
అభ్యుదయం

RNI: TEL TEL /2019/12836

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ గురువారం 29-10- 2026 సంపుటి : 6 సంచిక : 254 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

సర్ ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



మిగతా 2లో

- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు
- ఫామ్-6, ఫామ్-8 దరఖాస్తులకు గడువు విధించొద్దు
- ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు నిరంతరం దరఖాస్తుల స్వీకరణ
- ఫామ్ నింపలేదనే కారణంతో ఓట్లు తొలగించడం సరికాదు
- ఇప్పటికే ఓటు ఉన్నవారు ఫామ్-6 ఎందుకు నింపాలి?

పోలీసు సేవల్లో పారదర్శకతకు కొత్త అడుగు..

- ప్రజల అభిప్రాయాల కోసం సిటిజన్ ఫీడ్‌బ్యాక్ సెంటర్ ఏర్పాటు
- రాష్ట్రవ్యాప్తంగా 35 భరోసా కేంద్రాలు ఒకే డిజిటల్ వేదికపైకి
- ప్రజలకు అందుబాటులోకి సీఐడీ ప్రత్యేక వెబ్‌సైట్
- జైళ్ల నుంచి ఖైదీల విడుదలపై పోలీసులకు ఎస్ఎంఎస్ అలర్ట్స్
- నేర నియంత్రణకు జైల్ రిలీజ్ మానిటరింగ్ సిస్టమ్
- కేవలం 15 సెకన్లలో ముఖ గుర్తింపు.. కొత్త యాప్‌తో సులువు
- మొబైల్ ఫోన్లతోనే వేలిముద్రల సేకరణ.. వేగంగా ఆధారాలు
- దర్యాప్తు అధికారుల కోసం ఐదు సంపుటాల్లో ఎస్ఓపీలు
- ఏఐ విశ్లేషణతో నేర నెట్‌వర్క్‌ల గుర్తింపునకు అవకాశం
11. మహిళలు, పిల్లల భద్రతకు భరోసా సాఫ్ట్‌వేర్‌తో మెరుగైన పర్యవేక్షణ



2లో

ఎల్‌నినో, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు
రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు



- ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు గ్రామ స్థాయి నుంచే ముందస్తు చర్యలు
- జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని
- ఎక్కువ వేతనాలు ఇస్తే.. దానికి తగ్గట్టు మెటీరియల్ కాంపోనెంట్ నిధుల రాక
- ఒక్కో గ్రామానికి రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు సమకూరే అవకాశం
- వాటితో గ్రామాల్లో వసతులు, అభివృద్ధి భూగర్భజలాల పెంపుకు చర్యలు
- ఎంపీడీవోల ఆధ్వర్యంలో కమిటీలు అలసత్వం వహిస్తే సర్పంచ్‌లకు నోటీస్‌లు
- పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్, **అభ్యుదయం**

ఎల్‌నినో, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా సన్నద్ధమవుతోంది. గ్రామీణ స్థాయి నుంచీ ముందస్తు చర్యలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో గ్రామాల్లో ఉపాధి హామీ పనులు పెంచాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి పనిచూపాలని పంచాయతీరాజ్ శాఖ నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఉపాధి కూలీలు పెరిగితే.. వేతనాల చెల్లింపుల ఆధారంగా మెటీరియల్ కాంపోనెంట్ కూడా పెరుగుతుందని పేర్కొంది. దానితో అభివృద్ధి పనులకు నిధుల సమస్య కూడా ఉండదని స్పష్టం చేసింది. గ్రామాల్లో ఉపాధి పనులకు, పశు సంపదను కాపాడేందుకు,

మిగతా 2లో

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ సవరణ

- పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీలలో మార్పులు
- నవంబర్ 3కి బదులుగా 5వ తేదీన పోలింగ్
- నవంబర్ 5కి బదులుగా 7వ తేదీన ఓట్ల లెక్కింపు
- జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్పులు
- రెండు రోజుల పాటు వాయిదా పడిన ఎన్నికల ప్రక్రియ
- కొత్త షెడ్యూల్‌కు అనుగుణంగా ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు
- తేదీల మార్పును అభ్యర్థులు, ప్రజలు గమనించాలి
- ఎన్నికల నిర్వహణకు కొత్త తేదీల ప్రకారం ఏర్పాట్లు



అమరావతి, **అభ్యుదయం**

ఆంధ్రప్రదేశ్‌లో జరగాల్సిన జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (జెడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికలు వాయిదా పడ్డాయి. గతంలో ప్రకటించిన షెడ్యూల్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు తేదీలను కూడా రెండు రోజుల పాటు వెనక్కి జరిపింది. వివరాల్లోకి వెళితే, గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 3వ తేదీన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరగాల్సి ఉంది. అయితే, తాజా నిర్ణయంతో పోలింగ్ తేదీని నవంబర్ 5వ తేదీకి మార్చారు. అదేవిధంగా, నవంబర్ 5న

- మిగతా 2లో పేజీలో

ప్రగతిపై ప్రధాని మోడి
సిఎస్ లతో వీడియో సమావేశం



- ప్రగతి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయాలి: ప్రధాని మోదీ
- రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- ఎర్రుపాలెం--అమరావతి--నంబూరు రైల్వే లైన్ భూసేకరణ వేగవంతం చేయాలి
- నవంబర్, డిసెంబర్ నెలల్లో భూసేకరణ పూర్తి చేస్తాం: సీఎస్ సాయి ప్రసాద్
- నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కు పనులు వేగవంతం చేయాలని ఆదేశం
- విశాఖపట్నం పీఎం ఏక్తా మాల్ నిర్మాణ పురోగతిపై సమీక్ష
- పీఎం సేతు, ఐటీఐ ఎకోసిస్టమ్ అభివృద్ధిపైనా చర్చ
- కీలక ప్రాజెక్టుల అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రధాని దిశానిర్దేశం

మిగతా 2లో

కేసీఆర్ పాలనలో బాగున్న హాస్టళ్లు.. నేడు సంక్షోభంలో

మిగతా 2లో



సిద్దిపేట, **అభ్యుదయం:**

కేసీఆర్ పాలనలో క్షేమంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లు, నేడు సంక్షోభంలో పడ్డాయని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. బుధవారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన హాస్టల్స్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడారు. సమైక్య రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ దుస్థితి ఎలా ఉందో నేడు అదే పరిస్థితి పునరావృతం అయిందని విమర్శించారు. విద్యార్థులకు యూనిఫామ్ అందని పరిస్థితి ఉందని ,10వ తరగతి విద్యార్థుల

- సమైక్యనాటి పరిస్థితి పునరావృతం
- 15 నెలల నుంచి ట్యూటర్స్‌కి జీతాల్లేవు
- 6 నెలలుగా నిత్యావసరాల సరఫరా లేదు
- సిద్దిపేటలో హాస్టల్స్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో హరీశ్‌రావు
- 15 నెలలుగా ట్యూటర్లకు అందని జీతాలు
- ఆరు నెలలుగా నిత్యావసర సరుకుల సరఫరా నిలిపివేత
- విద్యార్థులకు యూనిఫామ్‌లు కూడా అందడం లేదు
- అప్పులు తెచ్చి నిత్యావసరాలు సమకూరుస్తున్న వార్డెన్లు



అఖిలపక్ష భేటీలో ఉత్తమ్ అబద్ధాలు

2లో

- కృష్ణా నీళ్లు ఏపీ కంటే మనమే ఎక్కువ వినియోగించుకున్నామని అసత్యాలు
- ప్రతిపక్షాల దుష్ప్రచారమేనని వ్యాఖ్యలు
- కృష్ణా జలాల వినియోగంపై అఖిలపక్ష భేటీలో వాడీవేడిగా చర్చ
- ఏపీ కంటే తెలంగాణే ఎక్కువ నీటిని వాడుకుందని ఉత్తమ్ వెల్లడి
- ప్రతిపక్షాల ఆరోపణలు అవాస్తవమంటూ మంత్రి వ్యాఖ్యలు

ఎల్‌నినో, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు

రాష్ట్ర ప్రభుత్వంముందస్తు చర్యలు

తాగు, సాగునీటి వనరుల సంరక్షణ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని దిశానిర్దేశం చేసింది.దీనికి సంబంధించి బుధవారం పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 12 వేల మంది సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడారు. నీటి సమస్య, కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామస్థాయిలో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి పనులు వేగవంతం చేయడంతోపాటు చెరువుల పునరుద్ధరణ, భూగర్భజలాల పెంపు, నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామీణ ప్రజలకు భరోసా కల్పించాలని స్పష్టం చేశారు.

గరిష్ఠ స్థాయిలో ఉపాధి కల్పించండి...

రాష్ట్రంలోని 12,516 పంచాయతీల్లో ఉపాధి పనులు ప్రారంభమయ్యాయని, మిగతా 244 పంచాయతీల్లోనూ వెంటనే చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశించారు. అక్టోబరు 27న ఉపాధి పనులకు రికార్డు స్థాయిలో 3,97,788 మంది కూలీలు హాజరయ్యారని.. ఈ సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. ఫామ్‌పాండ్లు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీచార్జ్ పనులు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఉపాధి పథకం ద్వారా వచ్చే నిధులు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలని సూచించారు. ఒక్కో గ్రామానికి రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు నిధులు సమకూరే అవకాశం ఉంటుందన్నారు. అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధుల్లో అలసత్వం వహించే సర్పంచులకు నోటీసులు ఇస్తామన్నారు. ఇక మంత్రి సీతక్క పలువురు సర్పంచులతో మాట్లాడి గ్రామాల్లో జరుగుతున్న పనుల వివరాలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేస్తే కేంద్రం నుంచి నిధులు వస్తాయని గుర్తు చేశారు. జీపీఏ?సఏపీ పోర్టల్‌లో ప్రతి గ్రామ పంచాయతీ వివరాలు ఉన్నాయని, ఆ వ్యవస్థను ఉపయోగించుకొని పనుల ప్రణాళికలు, అమలు, పర్యవేక్షణ మెరుగుపర్చాలని సూచించారు.

ఎంపీడీవో నేతృత్వంలో మండల స్థాయి కమిటీలు

ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడే సమస్యలపై ముందస్తు అంచనా వేసి నివారణ చర్యలు చేపట్టేందుకు మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ బుధవారం జీవో 579 ద్వారా మార్గదర్శకాలు జారీ చేసింది. ఎంపీడీవో చైర్మన్‌గా పంచాయతీరాజ్, సాగునీరు, గ్రామీణ నీటి సరఫరా శాఖల్లోని ఏఈలు, మండల వ్యవసాయ అధికారి, పశువైద్య అధికారి, ఉద్యానవన అధికారి సభ్యులుగా ఉంటారు. మండల పరిషత్ అధికారి(ఎంపీవో) కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి ఇతర శాఖల అధికారులను కమిటీలో చేర్చే అధికారాన్ని ఎంపీడీవోకు ఇచ్చారు. ఈ కమిటీ గ్రామాల్లో అవసరాలను గుర్తించడం, చేయాల్సిన పనులకు అంచనాలు సిద్ధం చేయడం, వివిధ శాఖల అనుమతులు పొందిన పనులు అమలు చేయడం వంటివి ప్రధాన బాధ్యతలని పేర్కొంది.

ఈ కమిటీలు రాష్ట్రవ్యాప్తంగా 35,959 చిన్న నీటి వనరులపై దృష్టిపెట్టాలని సూచించింది. మహిళా సంఘాల సహకారంతో ఆయా పంచాయతీల పరిధిలోని చెరువుల్లో నీటి లభ్యత ఆధారంగా పశుగ్రాసం పెంచాలని సూచించింది. తీవ్ర వర్షాభావ ప్రాంతాల్లో పశువుల తాగునీటి తొట్టెల నిర్మాణం చేపట్టాలని ఆదేశించింది

పోలీసు సేవల్లో పారదర్శకతకు కొత్త అడుగు..
ఏడు డిజిటల్ సేవలు ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 28: పోలీసు సేవలను మరింత పారదర్శకంగా, వేగంగా, సమర్థంగా అందించేందుకు తెలంగాణ పోలీసు శాఖ సాంకేతికతకు పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా నేర పరిశోధన విభాగం (సీఐడీ) రూపొందించిన ఏడు డిజిటల్ సేవలను డిజిపి సీవీ ఆనంద్ డీజీపీ కార్యాలయంలో ప్రారంభించారు. పౌరుల అభిప్రాయాల సేకరణకు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ సెంటర్..పోలీసు సేవలను ఇటీవల వినియోగించుకున్న ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు తెలుసుకునేందుకు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ సెంటర్ (సీఎఫ్‌సీ)ను ఏర్పాటు చేశారు. పిటిషన్లు, ఎఫ్ఐఆర్‌ల నమోదు, ఈ-చలాన్లు, పాస్‌పోర్టు వెరిఫికేషన్ సేవలపై ప్రజల స్పందనను ఈ కేంద్రం సేకరిస్తుంది.

భరోసా కేంద్రాలకు డిజిటల్ సేవలు..

మహిళా భద్రతా విభాగం రూపొందించిన 'భరోసా' సాఫ్ట్‌వేర్ ద్వారా రాష్ట్రంలోని 35 భరోసా కేంద్రాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చారు. బాధితులకు అందించే కౌన్సెలింగ్, వైద్య, న్యాయ, పునరావాస సేవల వివరాలను నమోదు చేసి, కేసు ప్రారంభం నుంచి ముగింపు వరకు పర్యవేక్షించవచ్చు. కాగితపు రిజిస్టర్లకు బదులుగా రాష్ట్రస్థాయి డ్యాష్‌బోర్డులు, 23 రకాల నివేదికలు అందుబాటులో ఉంటాయి.

విడుదలైన ఖైదీల నిఘా..

జైళ్ల నుంచి విడుదలయ్యే ఖైదీల సమాచారాన్ని పోలీసులకు సకాలంలో చేరవేసేందుకు జైల్ రిలీజ్ మానిటరింగ్ సిస్టమ్ (జేఆర్ఎంఎస్)ను అందుబాటులోకి తెచ్చారు. ఎన్ఐసీకి చెందిన ఈ-ప్రిజన్స్ వ్యవస్థను సీసీటీఎన్ఎస్‌తో అనుసంధానించారు. ఖైదీల విడుదల వివరాలను సంబంధిత పోలీస్‌స్టేషన్లు, అధికారులకు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయడంతోపాటు రాష్ట్రస్థాయి డ్యాష్‌బోర్డులు, కృత్రిమ మేధ ఆధారిత విశ్లేషణ, ఖైదీల వివరాల శోధనకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుంది. నేర నెట్‌వర్క్‌లను గుర్తించేందుకు, ముందస్తు నిఘాను బలోపేతం చేసేందుకు దోహదపడుతుంది.

15 సెకన్లలో ముఖ గుర్తింపు..

9.8 లక్షలకుపైగా ఫొటోలతో రూపొందించిన మొబైల్ ఫేస్ సెర్చ్ యాప్ ద్వారా సుమారు 15 సెకన్లలో ముఖాలను సరిపోల్చవచ్చు. అనుమానితులు, మృతులు, గుర్తుతెలియని మృతదేహాలు, తప్పిపోయిన వ్యక్తులను గుర్తించడంలో ఇది ఉపయోగపడుతుంది.

ప్రగతిపై ప్రధాని మోడి సిఎస్ లతో వీడియో సమావేశం

అమరావతి, వివిధ ప్రగతి ప్రాజెక్టులను వేగవతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు. ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు రైల్వే కనెక్టివిటీ, పిఎం ఏక్తా మాల్స్, బల్క్ డ్రగ్ పార్కుల అభివృద్ధి, పియం సేతు సహా ఐటిఐ ఇకోసిస్టమ్ వంటి ప్రగతి అంశాలపై బుధవారం ఆయన ఢిల్లీ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో వీడియో సమావేశం ద్వారా ఆయా ప్రాజెక్టుల ప్రగతిని సమీక్షించారు. వివిధ ప్రగతి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసే విధంగా రాష్ట్ర పభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రధాని కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి ఎర్రుపాలెం-అమరావతి-నంబరు రైల్వే లైనుకు సంబంధించిన ప్రగతని సమీక్షిస్తూ ఈరైల్వే ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను త్వర్వితగతిన పూర్తి చేసి రైల్వేకు అప్పగించాలని సిఎస్ సాయి ప్రసాద్ ను ఆదేశించారు. అదే విధంగా అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఏర్పాటు చేస్తున్న బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సిఎస్ ను ఆదేశించారు. తదుపరి విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న పియం ఏక్తామాల్ నిర్మాణానికి సంబంధించిన ప్రగతిని ప్రధానమంత్రి నరేంద్ర మోడి సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఎర్రుపాలె-అమరావతి-నంబూరు రైల్వే ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి నవంబరు, డిశంబరు మాసాల్లో పూర్తి స్థాయిలో భూసేకరణ పూర్తి చేసి అప్పగించడం జరుగుతుందని ప్రధానికి వివరించారు.

అనంతరం నక్కపల్లిలో ఏర్పాటు చేస్తున్న బల్క్ డ్రగ్ పార్కు, విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న ఏక్తామాల్ కు సంబంధించిన ప్రగతిని ప్రధానికి వివరించారు.

ఈ వీడియో సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా,

ముఖ్య కార్యదర్శి జె.శ్యామల రావు, కార్యదర్శులు కోన శశిధర్, డా.ఎన్.యువరాజ్,ఎపిఐఐసి ఎండి దినేష్ కుమార్, సిఆర్డిఏ అదనపు కమీషనర్ భార్గవ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాష్ గౌడ్‌కి రెడ్ కార్పెట్ వేసి.. మా సుధీర్ రెడ్డినేమో అడ్డుకున్నారు

రేవంత్ రెడ్డి పిరికిపందలా వ్యవహరిస్తున్నారని..పబ్లిక్ హియరింగ్ ప్రైవేట్ హియరింగ్‌గా మారిందని ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలికారు.. పబ్లిక్ హియరింగ్‌కు మా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని ఎందుకు అడ్డుకున్నారు.. మూసీ మా సుధీర్ రెడ్డి నియోజకవర్గం నుంచి పారుతుంది. ఎందుకు అనుమతించలేదని ప్రశ్నించారు.ఈ రోజు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ చట్ట విరుద్ధమని ఎమ్మెల్సీ దాసోజు తెలిపారు. 7300 కోట్ల రూపాయల ఆసియా అభివృద్ధి బ్యాంకు ఋణంతో మూసీకి టెండర్లు పిలిచారు.. ఎల్‌నినో పరిస్థితులు భయంకరంగా ఉంటే దాన్ని పటించుకోకుండా మూసీ ప్రక్షాళన పేరిట లూటీ చేస్తున్నారు. ప్రజలు కరువుతో అల్లాడుతున్నారు.

ఇల్లు కాలి ఒకరు ఏడుస్తుంటే.. ఇంకోడు చుట్ట కాల్చుకోవడానికి అగ్గి కోసం వెతికినట్టు ఉంది రేవంత్ తీరు అని ఎద్దేవా చేశారు. అన్నం పెట్టమంటే పెదవులకు లిప్‌స్టిక్ పూసినట్టు ఉంది.. ఇదే సౌదీలో అయితే రేవంత్ ఆయన మంత్రులను రాళ్లతో కొట్టి శిక్షించే వాళ్లన్నారు.

తక్షణం సాధారణ పరిస్థితులు నెలకొల్పాలి

చెట్ల తొలగింపు, డ్రైనేజీల శుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, తాగు నీటి సరఫరా, వీధి దీపాల పునరుద్ధరణ తదితర అంశాలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్షించారు.

852 పంచాయతీలపై తుపాను ప్రభావం:

మధ్యాహ్నం 2 గంటల వరకు అందిన నివేదికల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 75 మండలాల పరిధిలోని 852 గ్రామ పంచాయతీలు తుపాను ప్రభావానికి గురైనట్లు అధికారులు వివరించారు. ప్రభావిత జిల్లాల్లో 539 లోతట్టు, తీర ప్రాంత, ముంపు ప్రమాద ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన సహాయక చర్యలను అంశాలవారీగా తెలుసుకుని అంశాల వారీగా దిశానిర్దేశం చేశారు. అర్నబ్ తుపాను ప్రభావంతో వీచిన పెనుగాలులకు గ్రామీణ రహదారులపై 776 చెట్లు నేలకొరగగా, యుద్ధ ప్రాతిపదికన తొలగింపు ప్రక్రియ చేపట్టి, ఇప్పటివరకు 721 చెట్లను తొలగించినట్లు అధికారులు వివరించారు. కాకినాడ జిల్లాలో రోడ్లపై కూలిన 33 చెట్లను తొలగించామని, తుపాను ప్రభావం తీవ్రంగా ఉన్న డా. బి ఆర్ అంబేద్కర్ కోనసీమలో కొంతమేరకు సహాయక చర్యలు ఆలస్యంగా జరుగుతున్నాయని తెలిపారు. మిగిలిన 55 చెట్లను కూడా బుధవారం సాయంత్రానికి తొలగించి గ్రామీణ ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

డ్రెయిన్లలో ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూడాలి:

తుపాను కారణంగా నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడిన 577 డ్రెయిన్లను గుర్తించగా, 528 డ్రెయిన్లలో అడ్డంకులను తొలగించినట్లు అధికారులు తెలిపారు. డ్రెయిన్లలో నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడితే, భారీ వర్షాలతో ఏర్పడిన నీటి నిల్వల తొలగింపు కష్టసాధ్యం అవుతుందని, మిగిలిన 49 డ్రెయిన్లను కూడా తక్షణం శుభ్రం చేయాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. డ్రెయిన్లలో మురుగు నీరు నిల్వ ఉంటే ప్రజలు ఇబ్బందులుపడతారని, భారీ వర్షాలు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల నుంచి నీరు తక్షణం బయటకు వెళ్లేలా డ్రెయినేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. డ్రెయిన్లలో ప్రవాహాలను అధికారులు నిరం తరం పర్యవేక్షించాలని పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ అధికారులకు తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తరువాత అంటు వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వీధి దీపాల పునరుద్ధరణకు ప్రాధాన్యం:

తుపాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల పరిధిలో 566 వీధి దీపాలు దెబ్బతినగా, ఇప్పటివరకు 147 పునరుద్ధరించినట్లు అధికారులు తెలిపారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ సవరణ



చేపట్టాల్సిన ఓట్ల లెక్కింపు ప్రక్రియను నవంబర్ 7వ తేదీన నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ మార్పులకు గల కారణాలను అధికారులు స్పష్టంగా వెల్లడించనప్పటికీ, పరిపాలనా సౌలభ్యం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద, ముందుగా ప్రకటించిన తేదీలతో పోలిస్తే పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు రెండూ రెండు రోజుల ఆలస్యంగా జరగనున్నాయి. ఈ మార్పులను అభ్యర్థులు, అధికారులు, ప్రజలు గమనించాలని ఎన్నికల సంఘం సూచించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్లను కొత్త తేదీలకు అనుగుణంగా అధికారులు సవరించుకుంటున్నారు.

సర్ ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

న్యూ ఢిల్లీ, భీమోదయం: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఫామ్ 6, 8 దరఖాస్తులకు ఎలాంటి గడువు పెట్టొద్దని స్పష్టం చేసింది. వలస కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తులను నిరంతరం స్వీకరించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.
ఈ సందర్భంగా 'ఫామ్ నింపలేదనే కారణంతో ఓట్ల తొలగింపు సరికాదు. అర్హులకు ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత మీపైనే ఉంది. ఇప్పటికే ఓటు ఉన్నవారు ఫామ్-6 ఎందుకు నింపాలి. చిరునామా మార్చుకోవాల్సిన ఓటర్లకు ఫామ్-8తో అవకాశం కల్పించే అంశాన్ని పరిశీలించాలని' కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు సూచించింది. ఈ కేసుకు సంబంధించి తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

కేసీఆర్ పాలనలో బాగున్న హాస్టళ్లు..
నేడు సంక్షోభంలో

ట్యూటర్స్‌కు 15 నెలల నుండి జీతాల్లేవని,. 6నెలలుగా నిత్యావసర సరుకుల సరఫరా లేదని చెప్పారు.నిత్యావసరాలకు వార్డెన్ అప్పులు తెచ్చి కడుతున్నారని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మూడు మండలాల్లో బ్రేక్ ఫాస్ట్ పథకం ఎలా వస్తుంది?. సిద్దిపేట నియోజకవర్గంలోని ఎందుకురాదు అని ప్రశ్నించారు. వెంటనే సిద్దిపేట జిల్లాలో పూర్తి స్థాయిలో బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సాలర్‌షిప్‌లకు విద్యార్థుల్లో దరఖాస్తు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. కార్యక్రమం లో సోషల్‌వెల్ఫేర్ జిల్లా అధికారులు, నోడల్ ఆఫీసర్స్, హాస్టల్స్ వార్డెన్స్ పాల్గొన్నారు.

అఖిలపక్ష భేటీలో ఉత్తమ్ అబద్ధాలు

హైదరాబాద్, అక్టోబర్ 28 : నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మరోసారి అబద్ధాలు వల్లెవేశారు. కృష్ణా జలాల వినియోగంపై ప్రతిపక్షాలే తప్పుడు లెక్కలు చెప్తున్నాయని అంటూ ఆయనే తప్పుడు ప్రచారానికి దిగారు. బుధవారం సచివాలయంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నదీజలాల అంశంపై కొన్ని ప్రతిపక్ష పార్టీలు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని భేటీ అనంతరం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 2026 అక్టోబర్ 28 నాటికి శ్రీశైలం జలాశయం నుంచి తెలంగాణ 127.57 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్ 72.237 టీఎంసీలు, నాగార్జునసాగర్ జలాశయం నుంచి తెలంగాణ 41.908 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్ 17.207 టీఎంసీలు వినియోగించాయని వెల్లడించారు. ఈ గణాంకాలు ఇలా ఉంటే.. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నుంచి తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్ ఎకువ కృష్ణా జలాలను వినియోగిస్తున్నదని బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణ అవాస్తవమని పేర్కొనడం గమనార్హం.

ఎన్డీఎస్ఏ సూచనలేనంటూ అదే వాదన

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల మరమ్మతు, పునరుద్ధరణ పనులు, కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ నియమించిన టెక్నికల్ ఓవర్ సైట్ కమిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా జరుగుతున్నాయని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. ఈ కమిటీలో ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూసీ, ఇతర ప్రభుత్వ సంస్థలకు చెందిన ప్రముఖ నిపుణులు ఉన్నారని, వారి సూచనలనే తాము పాటిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఆ బరాజ్‌ల మరమ్మతు పూర్తయ్యే వరకు, గేట్లను కిందకు దించడానికి ఎన్డీఎస్ఏ అనుమతించదని, ఈ పరిస్థితుల్లో నీటిని నిల్వ చేయడం లేదా ఎత్తిపోత సాధ్యం కాదని స్పష్టంచేశారు. అన్నారం, సుందిళ్ల బరాజ్‌నూ ఉపయోగించకూడదని ఎన్డీఎస్ఏ స్పష్టంగా పేర్కొన్నదని చెప్పారు. మేడిగడ్డ మరమ్మతులు చేసుకోవాలని ఎన్డీఎస్ఏ గతంలోనే సూచించినప్పటికీ, మంత్రి ఉత్తమ్ మాత్రం ఎన్డీఎస్ఏను సాకుగా పేర్కొనడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు


ఎస్సై జయబాబు



ఏలూరు జిల్లా అక్టోబర్ 28
ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం లోని టీ నర్సాపురం మండలంలో ఆర్నబ్ తుఫాన్ నేపథ్యంలో మండలంలో లోతట్టు, తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలను టీ నర్సాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సేఫ్ జోన్ కి తీసుకువచ్చే వారి యొక్క ఆలనా పాలన చూసుకోవడం వారికి షెల్టర్ ఏర్పాటు చేసి భోజనాలు వంటివి ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ వారు మరియు పరివేక్షణలో టీ నర్సాపురం ఎస్సై జయ బాబు ప్రతిక్షణం మండలంలోని వాగు ప్రాంతంలోని ప్రజలకు తుఫాన్ హెచ్చరికలు జారీ చేస్తూ పర్యవేక్షణ చేస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తు చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలకు తరలించడం వారి యొక్క పరిస్థితులను తరసు పరిశీలించడం వారితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని వారికి సహాయం చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నారు..

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ పర్యటన

- తుఫాను పరిస్థితులపై క్షేత్రస్థాయిలో సమీక్ష..
-పోలీసు అధికారులు, సిబ్బందికి కీలక సూచనలు



రాజమండ్రి,అక్టోబర్ 28
తుఫాను నేపథ్యంలో ప్రజల భద్రతను పర్యవేక్షించేందుకు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ రాజానగరం, కొవ్వూరు, నిడదవోలు, చాగల్లు తదితర ప్రాంతాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.తుఫాను ప్రభావంతో చెట్లు కూలిపడటం, రహదారులకు అంతరాయం కలగడం, ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు పోలీసులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. రెవెన్యూ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని, ప్రజల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
ప్రజలు అత్యవసర పరిస్థితులు మినహా బయటకు రావద్దని, పాలు, పండ్లు, కూరగాయలు, బియ్యం, పప్పులు తదితర నిత్యావసర సరుకులను ముందుగానే సమకూర్చుకుని సిద్ధంగా ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు. రాత్రి 8 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ప్రజలు రోడ్లపై తిరగవద్దని, వ్యాపారులు తమ దుకాణాలను రాత్రి 8 గంటలలోపు మూసివేయాలని కోరారు.

దుర్గంధంతో డంపింగ్ యార్డ్ ని తలపిస్తున్న టీ నర్సాపురం బస్టాండ్....?




ఏలూరు జిల్లా అక్టోబర్ 28ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం టీ నర్సాపురం మండలం టీ నర్సాపురంలో గల ప్రధాన బస్ స్టాండ్ దుర్గంధంతో డంపింగ్ యార్డ్ ను తలపిస్తున్న బస్టాండ్.....? వివరాల్లోకి వెళితే గత కొన్ని ఏళ్ల క్రితం ఎంతో ప్రతిష్టాత్మకంగా టీ నర్సాపురం మండలంలో బస్ స్టాండ్ నిర్మాణం చేపట్టడం జరిగింది రాను రాను కాలంలో బస్టాండ్ చుట్టుపక్కల ఉన్న ఖాళీ స్థలంలో షాపులు ఏర్పాటు చేసి ఆదాయం వనరులుగా మార్చిన వైనం..! అసలు ఆ ప్రాంతాన్ని పట్టించుకోవడం లేదు కనీసం అక్కడ బస్సు ప్రయాణికులకు సరైన వసతులు కానీ టాయిలెట్స్ కానీ లేకపోవడం. .....? స్త్రీలుకు చిన్నపిల్లలకు వృద్దులకు....కనీసం టాయిలెట్స్. లేని దుస్థితి.....? పరిశుభ్రత లేని బస్టాండ్.... పట్టించుకోని సంబంధిత అధికార యంత్రాంగం...? పూర్తి స్థాయిలో శిథిల వ్యవస్థకు వెళ్లే విధంగా బస్టాండ్ మారడం జరిగింది ఆ బస్టాండులో అనేక అసాంఘిక కార్యకలాపాలు చెత్త పాడవేయడానికి డంపింగ్ స్థలంగా మారింది ఆ చుట్టుపక్కల ఉన్న షాపులను క్లోజ్ చేసి బస్టాండులో బస్సులు తిరిగి వెళ్లే విధంగా ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా , శుభ్రతతో బస్టాండ్ అందించాలని ప్రజలు కోరుతున్నారు..,.

గండిగూడెం లో కూటమి అభ్యర్థి ఎంపిటిసి శీలం ప్రచారం జోరు

గ్రామ సమస్యలు పరిష్కారం ఎప్పుడు - గ్రామ ప్రజలు

ఎలక్షన్స్ అనంతరం గ్రామ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం చేస్తాం - హామీ ఇచ్చిన ఎంపీటీసీ 2 శీలం

ఏలూరు జిల్లా అక్టోబర్ 28
ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలోని టీ నర్సాపురం మండలంలోని గండిగూడెం గ్రామ సమస్యలపై రాజకీయ పార్టీల నాయకులను, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి నామినేషన్ వేసిన అభ్యర్థులను ప్రజలు నిలదీయాలని, ప్రశ్నించాలని 'మేము సైతం మిత్ర బృందం ఆధ్వర్యంలో ఫ్లెక్సీల ఏర్పాటు, గ్రూప్ మీటింగుల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం, ఆ అంశం జిల్లా వ్యాప్తంగా చర్చకు రావడం, జిల్లా అధికారులు ఆరా తీయడం జరిగిన నేపథ్యంలో బుధవారం కీలక పరిణామం చోటు చేసుకుంది.నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో బుధవారం నాడు గండిగూడెం రామాలయం వద్ద కూటమి నాయకులు, కార్యకర్తలు స్వామివారిని దర్శించుకుని లాంఛనంగా ప్రచార పర్వాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ హాల్ వద్ద కూటమి నాయకులను గ్రామస్తులు నిలదీశారు . ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ఎస్.డి. నాజర్ పాషా, గ్రామ పెద్దలు ప్రజల సమక్షంలో గండిగూడెం ప్రధాన సమస్యలను కూటమి నాయకుల దృష్టికి తెచ్చారు.ప్రధాన బీటీ రోడ్డు ,గండిగూడెం పాల కేంద్రం నుండి చింతల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుండి రెండు కోట్ల రూపాయలకు సాంకేతిక అంచనాలు పూర్తయ్యాయి, నిధులు మంజూరు కాకపోవడంతో పనులు నిలిచిపోయాయి.పుష్కరాల నిధుల ద్వారానైనా రోడ్డు పనులు ప్రారంభించాలి.
డ్రైనేజీ వ్యవస్థ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు, దోమలు ప్రబలడంతో వృద్ధులు, చిన్నారులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. టి. నరసాపురం పంచాయతీ వారు 55 లక్షల రూపాయలకు సాంకేతిక అంచనా రూపొందించారు, నిధులు మంజూరు చేయాలి.
ఉడతలు మెట్ట రోడ్డు రైతులకు ఎంతో ఉపయోగకరమైన ఉడతల మెట్ట రోడ్డును గ్రావెల్ రోడ్డుగా అభివృద్ధి చేయాలి.విద్యుత్ సమస్య కరెంటు స్తంభాల ఎత్తు పెంచాలి, నిర్మాణం పూర్తయి ప్లాట్ ఫామ్ లపై ట్రాన్స్ ఫార్మర్లు బిగించాలి.ఇతర సమస్యలు – నిరుపేదలకు పక్కా ఇళ్ల మంజూరు, అసంపూర్తిగా నిలిచిన అంగన్వాడీ పాఠశాలను పూర్తి చేయాలి.గత 30 ఏళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గండిగూడెం గ్రామాన్ని అభివృద్ధి చేయాలి ల్,ఈ సమస్యలపై స్పందించిన కూటమి నాయకులు, సమస్యలను ప్రభుత్వం దృష్టికి



తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని శీలం వెంకటేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మరియు ఎంపీటీసీ అభ్యర్థులు, జడ్పిటిసి అభ్యర్థి కూరపాటి సుజాత, ఎంపిటిసి 1 అభ్యర్థి బైగాని సత్యవతి గండిగూడెం గ్రామ పెద్ద కొరివి శేషారావు, పొదిలి రామారావు,కూటమి నాయకులు జోనుబోయిన సోంబాబు, చింతలపూడి నవీన్, పింగుల మధు (జనసేన), చాట్రాతి యుగంధర్ (బీజేపీ), రాచబంటు వేములయ్య, కొరివి వెంకటేశ్వర్లు, సాయి, కొక్కండ శ్రీనివాస్, మన్యం వెంకటేశ్వరరావు, తనగాల వీరయ్య, కూటమి నాయకులు కిలారు సాంబశివరావు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇజ్రాయెల్ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్..

తగ్గనున్న నెతన్యహూ మెజారిటీ !



జెరుసలాం: ఇజ్రాయెల్‌లో సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. ప్రస్తుతం కౌంటింగ్ జరుగుతోంది. అయితే ఎగ్జిట్ పోల్స్ ప్రకారం(×ంతీుఖవశ్రీఅ జుఞఱ్ ్రాశీశ్రీశ్రీం) ఏ పార్టీకి మెజారిటీ రావడంలేదు. ప్రధాని బెంజిమన్ నెతన్యహూకు చెందిన లికుడ్ పార్టీ కానీ, మాజీ మిలిటరీ చీఫ్ గాధి ఐసెన్‌కోట్‌కు చెందిన యాసర్ పార్టీ కానీ సంపూర్ణ మెజారిటీ సాధించడం లేదు. అయితే బెంజిమన్ నెతన్యహూ పార్టీకి మెజారిటీ తగ్గే అవకాశాలు ఉన్నట్లు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేస్తున్నాయి. కానీ ఆయన కూటమి పార్టీలు మాత్రం రాణించే అవకాశాలు ఉన్నట్లు భావిస్తున్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో 120 సీట్లు ఉన్నాయి. అయితే తాజా ఎన్నికల్లో రికార్డు స్థాయిలో ఓటింగ్ జరిగింది.సెంట్రల్ ఎలక్షన్ కమిటీ ప్రకారం 77.7 శాతం పోలింగ్ ఝరిగింది. 1999 తర్వాత ఇదే అత్యధిక స్థాయి ఓటింగ్. తుది ఫలితాలను ప్రకటించిన తర్వాత అత్యధిక సీట్లు సాధించిన పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు ఇజ్రాయెల్ ప్రెసిడెంట్ ఆహ్వానిస్తారు. కానీ ఈ ప్రక్రియకు కొన్ని వారాలు పట్టే అవకాశం ఉన్నది. ఎగ్జిట్ పోల్స్‌లో ప్రతిపక్ష యాషర్ పార్టీకి కాస్త అనుకూలంగా ఫలితాలను ఇవ్వడంతో.. టెల్ అవివ్‌లోని ఆ పార్టీ కార్యాలయం వద్ద భారీగా సంబరాలను నిర్వహించారు. బీబీ గో హోమ్ అన్నారు. యాషర్ పార్టీ కూటమికి అత్యధిక స్థానాలు దక్కే అవకాశాలు ఉన్నట్లు కెన్నసెట్ పేర్కొన్నది. యాషర్ కూటమికి 52 నుంచి 53 స్థానాలు , ఇక నెతన్యహ కూటమికి 50 సీట్లు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

57 సీట్లతో లీడింగ్‌లో నెతన్యహూ కూటమి

దాదాపు 42 శాతం బ్యాలెట్ బాక్సులను లెక్కించారు. సెంట్రల్ ఎలక్షన్ కమిటీ పాక్షిక రిపోర్టు ప్రకారం నెతన్యహూ అనుకూల కూటమి 57 సీట్లలో లీడింగ్‌లో ఉన్నది. ఇక ప్రతిపక్ష యాషర్ కూటమి 47 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మిగితా 16 సీట్లు అరబ్ కూటమి పార్టీల ఆధీనంలో ఉన్నాయి. అయితే ఆ పార్టీలు నెతన్యహూకు ఓకే చెప్పే అవకాశాలు ఉన్నాయి. సైనికుల ఓట్లను చివరలో లెక్కిస్తారు.

'అర్నబ్' ఎఫెక్ట్.. ఏపీలో మరో ఏడు రోజులు కుండపోత వర్షాలు..!

అర్నబ్ తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. మరో ఏడు రోజులపాటు కూడా భారీ వర్షాలు కొనసాగుతాయని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ కేంద్రం తాజా నివేదిక ప్రకారం.. కోస్తాంధ్ర, యానాంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.ఈ ఏడు రోజుల్లో కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. తీరం వెంబడి గంటకు 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి తీర ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. ఇప్పటికే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలవల్ల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు.
మరోవైపు సీఎం చంద్రబాబు తుపాను పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో ఉందని, సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు. మరోవైపు రాయలసీమలో రాబోయే నాలుగు రోజులపాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొన్నది.

రెండోరోజు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి రోడ్ షో కు భారీ స్పందన



శ్రీ సత్య సాయి జిల్లా అక్టోబర్ 28
హిందూపురం మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా బుదవారం రెండోరోజు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి నిర్వహిస్తున్న రోడ్ షో కు భారీ స్పందన లభిస్తోంది.హోండా షోరూం దగ్గర పైనాపిల్ ఫ్రూట్స్ తో చేసిన గజమాలతో స్వాగతం పలికారు.అనంతరం వార్డులలో రోడ్ షోలో ఆమె పాల్గొని వార్డు ప్రజలకు అభివాదం తెలిపారు.హిందూపురం పట్టణంలోని ఒకటి , రెండు, మూడు,నాలుగు,ఐదు, ఆరు, ఏడు ,ఎనిమిది వార్డులో కొల్లకుంట, త్యాగరాజు నగర్, చౌడేశ్వరి కాలని ,ఆర్టీసీ కాలనీ,త్యాగరాజు, నగర్ శాంతినగర్ ప్రాంతాల్లో నిర్వహించిన రోడ్ షోకు భారీ స్పందన లభించింది. శేఖర్, నాగభూషణ్ ,సుశీలఅశోక్, ఆర్టీసీ కాలనీ 5 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కే. ప్రసాద్ (బాబు రెడ్డి) ఆరవ వార్డ్ షేక్ పజిల్ రెహమాన్ భాష, ఎనిమిదో వార్డ్ వెంకటరమణలకు మద్దతుగా వసుంధర మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేస్తున్న అభివృద్ధిని చూసి కౌన్సిలర్ అభ్యర్థులకు , చైర్మన్ అభ్యర్థి పిఎస్ మంజునాథ్ సైకిల్ గుర్తుకే ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వార్డ్ ప్రజలను కోరారు.టిడిపి కౌన్సిలర్లు అభ్యర్థులు, భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి పార్టీ లోకి చేరినటువంటి సామాజిక సేవ నాయకుడు

బోయ సామాజిక వర్గానికి చెందినటువంటి చియ్యేడు గోపాల్



అనంతపురం అక్టోబర్ 28 అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో పుట్టినటువంటి చియ్యేడు గ్రామంలో బోయ సామాజిక వర్గానికి చెందినటువంటి యువజన నాయకుడు చి ఏడు గోపాల్ 300 మందితో అనంతపురంలో బిజెపి ఆఫీసుకు వచ్చి బిజెపిలో చేరడం జరిగినది అనంతపురం మేయర్ అభ్యర్థిగా నిలబడుతున్నటువంటి రాజేష్ బాబు కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమానికి బిజెపి స్టేట్ లీడర్లు కూడా పాల్గొన్నారు గోపాల్ వెంట చియ్యేడు గ్రామములో ఉన్నటువంటి స్నేహితులు బంధువులు కార్యకర్తలు అందరూ కూడా వచ్చి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు అని చెప్పుకోవచ్చు గోపాల్ మాట్లాడుతూ బీజేపీలో చేరడానికి ప్రథమ ఉద్దేశ్యం ఏమంటే మోడీ నాయకత్వంలో దేశము ప్రగతి అభివృద్ధి పథకమును నడుస్తున్నది కాబట్టే బిజెపి పార్టీ ప్రజలకు సేవలు అందించవచ్చని ఉద్దేశ్యంతోనే ఈ పార్టీలో చేరడం జరిగిందని ఈ కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు

పీవీ అంకిత భావాన్ని గుర్తించి అంజలీదేవిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

– బ్రాహ్మణ సంఘం



వినుకొండ అక్టోబర్ 28

వినుకొండ పురపాలక సంఘం ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సంపూర్ణ మద్దతుతో 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సామాజిక కార్యకర్త పీవీ సురేష్ బాబు తల్లి, పోలూరి అంజలీదేవికి మద్దతుగా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు.?ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘ నాయకులు మాట్లాడుతూ సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండే సామాజిక కార్యకర్త పీవీ.సురేష్ బాబు సేవలను, వార్డు అభివృద్ధి పట్ల ఆయనకున్న అంకితభావాన్ని గుర్తించి, వారి తల్లి అంజలీదేవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. వార్డులో సుపరిపాలన, ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యం కావాలంటే కూటమి మద్దతు కలిగిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు.?ఈ ప్రచార కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ పెద్దలు జీవి రమణారావు, బొగ్గరం బుచ్చిరాజు, భాగవతుల రవికుమార్, గాలి శ్రీనివాసరావు, శర్మ, భువనగిరి సుబ్రహ్మణ్యం, పులిపాక బ్రదర్స్, దేవలపల్లి బ్రదర్స్, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంజలీదేవికి తమ పూర్తి మద్దతు తెలిపారు.

వినుకొండలో కూటమి విజయం ఖాయం : చీఫ్ విప్ జీవీ

- వైసీపీ తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు.. 36 వార్డుల అభివృద్ధే మా ధ్యేయం : చీఫ్ విప్ జీవీ



వినుకొండ అక్టోబర్ 28 పట్టణంలోని 1, 2 వార్డులలో నిర్వహించిన పురపాలక ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొని, ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థులను, అలాగే చైర్మన్ అభ్యర్థి షమీంఖాన్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైసీపీ వాళ్ళు చేసే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, ఏ ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందో ప్రజలకు బాగా తెలుసని పేర్కొన్నారు. పట్టణంలోని 36 వార్డులలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని, ప్రతి వార్డునూ సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని జీవీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు మానుకొండ శివప్రసాద్ , నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తక్షణమే స్పందించి క్లియర్ చేసిన ద్వారకాతిరుమల పోలీసులు



ఏలూరు జిల్లా అక్టోబర్ 28)ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలంలో తుఫాను సమయంలోనూ తక్షణమే స్పందించిన ద్వారకాతిరుమల పోలీసులు రహదారిపై కూలిన చెట్టు తొలగింపు రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకొన్న ద్వారకా తిరుమల ఎస్ఐ సుధీర్ వారి యొక్క సిబ్బంది.తుఫాను ప్రభావంతో ద్వారకాతిరుమల మండలం రామన్నగూడెం నుంచి వెంకట కృష్ణాపురం వెళ్లే మార్గంలోని దొరసానిపాడు వద్ద రహదారిపై చెట్టు కూలిపడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడే పరిస్థితి నెలకొంది.ఈ విషయాన్ని గుర్తించిన ఎస్ఐ సుధీర్ పోలీసు సిబ్బందితో కలిసి వెంటనే స్పందించారు.తుఫాను పరిస్థితులను సైతం లెక్కచేయకుండా, రహదారిపై అడ్డంగా పడిన చెట్టును తొలగించే చర్యలు చేపట్టారు. తద్వారా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా, ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, అత్యవసర సమయాల్లో తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టిన ద్వారకాతిరుమల పోలీసుల చర్యలు అభినందనీయం.ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారని, తుఫాను సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ అధికారుల సూచనలను అనుసరించాలని ఎస్ఐ సుధీర్ తెలియ చేసినారు

సమాచార హక్కు చట్టంపై రైతులకు అవగాహన కల్పించడమే లక్ష్యం...

- రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం...

ఈపూరు అక్టోబర్ 28

సమాచార హక్కు చట్టం--2005 ద్వారా ప్రభుత్వ పథకాలు, నిధులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల వివరాలను తెలుసుకునే హక్కు ప్రతి పౌరుడికి ఉందని మండల వ్యవసాయ అధికారి ఆర్. రామారావు తెలిపారు. పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలంలోని కొండ్రముట్ల రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, "ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే పనులు, అమలవుతున్న పథకాలు, వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన నిధుల వివరాలను ప్రజలు సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవచ్చని



ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెరగడంతో పాటు, జవాబుదారీతనం మెరుగు పడేందుకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.ప్రజలు తమకు అవసరమైన ప్రభుత్వ సమాచారాన్ని చట్టబద్ధంగా పొందేందుకు ఈ చట్టం వీలు కల్పిస్తుందని,ఏదైనా ప్రభుత్వ శాఖకు సంబంధించిన సమాచారాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకుంటే, సంబంధిత ప్రజా సమాచార అధికారి సాధారణంగా 30 రోజుల్లోగా సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. రైతులు తమకు అందాల్సిన పథకాల ప్రయోజనాలు, వ్యవసాయ శాఖకు సంబంధించిన సమాచారం, ప్రభుత్వ నిర్ణయాల వివరాలను తెలుసుకునేందుకు సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని, ప్రభుత్వ సేవలను పారదర్శకంగా పొందేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కే సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు


- అర్నబ్' తుఫాను తీరం దాటినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలి.. జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం, అక్టోబర్ 28

'అర్నబ్' తుఫాను తీరం దాటినప్పటికీ, జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. ప్రజలు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని, అత్యవసర పరిస్థితులు మినహా ఎవరూ బయటకు రావద్దని స్పష్టం చేశారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, అత్యవసర పరిస్థితులు తలెత్తినా జిల్లా కలెక్టరేట్‌తో పాటు డివిజన్, మండల స్థాయిల్లో ఏర్పాటు చేసిన నియంత్రణ కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు.ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అధికారులు సూచించే జాగ్రత్తలను పాటించాలని, అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ తమతో పాటు కుటుంబ సభ్యుల భద్రతను కూడా కాపాడుకోవాలని కోరారు.



అర్ధరాత్రి తుఫాను ప్రభావం పై కంట్రోల్ రూమ్ నుంచి కలెక్టర్ పరిశీలన..


అర్నబ్ తుఫాను ప్రభావం, కదలికలపై అర్ధరాత్రి వేళ కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి కలెక్టర్ పర్యవేక్షించారు .రాత్రి ఒంటి గంటకు కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో పరిస్థితులను తుఫాను కదలికలను టీవీ స్క్రీన్ల ద్వారా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, సహాయ కలెక్టర్ కె. ఆదిత్య శర్మ పరిశీలించారు.తుఫాను పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణకు అధికారుల అప్రమత్తత గా ఉండాలని సూచించారు.గడిచిన 6 గంటల్లో గంటకు 10కిమీ వేగంతో కదులుతున్న తుపాన్,నర్సాపూర్ కు 30కిమీ,యానాంకు 60 కిమీ, కాకినాడకు 80కిమీ,



మచిలీపట్నంకు 80కిమీ దూరంలో కేంద్రక కేంద్రీకృతమై ఉంది. ఇది యానాం సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది.అర్నబ్ తుఫాను బుధవారం ఉదయం టెలీకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా, మండల స్థాయి అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.తుఫాను ప్రభావంతో రహదారులపై పడిన చెట్ల తొలగింపు, దెబ్బతిన్న విద్యుత్ లైన్లు, స్తంభాల మరమ్మతులకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. కొవ్వూరు ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా అంతరాయంపై స్పందించిన కలెక్టర్, ఏపీఈపీడీసీఎల్ అధికారులతో మాట్లాడి సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు. ఆసుపత్రుల్లో జనరేటర్ల ద్వారా విద్యుత్ సరఫరా, ప్రసవాలు, సిజేరియన్ ఆపరేషన్లు సహా అత్యవసర వైద్య సేవలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

తీరం దాటిన తుఫాన్.. భారీ వర్షాలకు ఛాన్స్..

రేపు శ్రీకాకుళం, మన్యం, విజయనగరం జిల్లాల్లో ఒకటి,రెండు చోట్ల భారీ వర్షాలు మిగిలిన చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గంటకు 40-50కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలతో ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదన్నారుతుపాను ప్రభావిత జిల్లాల్లో అత్యవసర సహాయక చర్యలకోసం అనకాపల్లి (3), కాకినాడ(3), కోనసీమ(4), తూర్పుగోదావరి (2), ఏలూరు (1) పశ్చిమగోదావరి(2), కృష్ణా (2), శ్రీకాకుళం(2), బాపట్ల(1), అల్లూరి(2), పోలవరం (2), మన్యం(1), ఎన్టీఆర్(1), విశాఖ (1) మొత్తంగా 16 ఎన్డీఆర్ఎఫ్ ,11 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందస్తుగానే జిల్లాల్లో సిద్ధంగా ఉంచారు. వీటితో పాటుగా అగ్నిమాపక సిబ్బంది, పోలిసు బృందాలు స్థానికంగా చెట్లు తొలగింపు వంటి పునరుద్ధరణ పనుల్లో



ఉన్నారు.బుధవారం సాయంత్రం నాటికి కృష్ణా జిల్లా చల్లపల్లిలో 111.7మిమీ, బాపట్ల జిల్లా గూడవల్లిలో 104మిమీ, కృష్ణా జిల్లా తరకటూరులో102మిమీ, బోడగుంటలో 101మిమీ, ఘంటశాలలో 100మిమీ, గూడూరులో 97మిమీ, కాకినాడ జిల్లా చేబ్రోలులో 92మిమీ, కృష్ణా జిల్లా నాగాయలంకలో 89.5మిమీ, హంసలదీవిలో 88మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు

రేవంత్ రెడ్డి పాలనలో ఎమర్జెన్సీ పరిస్థితులు- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బడంగ్ పేట్‌రాష్ట్రంలో రైతులు సాగునీరు, విద్యుత్ కొరతతో అల్లాడుతుంటే మూసీ ప్రాజెక్టుకు రూ.1.40 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టు బాధితుల కోసం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా తనను, తన కుమారుడు కార్తీక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయడం దారుణమని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పాలన కొనసాగుతోందని విమర్శించారు.రాష్ట్రంలో కరువు పరిస్థితులు, సాగునీటి కొరత, విద్యుత్ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. నీరు అందక పంటలు ఎండిపోతుంటే రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం, మూసీ ప్రాజెక్టు కోసం భారీగా నిధులు ఖర్చు చేయాలని నిర్ణయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టుకు ప్రతిపాదించిన నిధుల్లో కొంత మొత్తాన్ని రైతుల సంక్షేమానికి కేటాయిస్తే వేలాది మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

పంటలు ఎండిపోతే ప్రభుత్వానికి సంబంధం లేదన్నట్లుగా రైతుల నుంచి స్వీయ ధ్రువీకరణ పత్రాలు తీసుకోవడం బాధాకరమని విమర్శించారు. రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు పంట నష్టపోయిన వారికి తక్షణమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.కరువు పరిస్థితులతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి బాధిత రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు. అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న రైతులకు సాగునీరు, విద్యుత్ అందకపోతే వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు భరోసా కల్పించడం, వ్యవసాయాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు. రైతులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తూ భారీ ప్రాజెక్టులపై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం సరైన విధానం కాదని హితవు పలికారు.

ఘనంగా అంతర్జాతీయ పొగాకు రైతుల దినోత్సవం

- బర్లి టొబాకో గ్రోవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైతులు ర్యాలీ



వినుకొండ అక్టోబర్ 28

వినుకొండ ప్రాంతంలోని బర్లి పొగాకు రైతులు బుధవారం అంతర్జాతీయ పొగాకు రైతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినుకొండ బర్లి గ్రోవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముసిరిక శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చట్టబద్ధమైన సిగరెట్లపై పెరుగుతున్న పన్నుల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల అక్రమ సిగరెట్ల విక్రయాలు పెరిగే అవకాశం ఉందని, దీనివల్ల ఆరోగ్యానికి ముప్పు మునుపటి కంటే ఎక్కువగా ఉండటమే కాకుండా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. అలాగే (జుశ్రీ చీఅఅశీ) పరిస్థితుల వల్ల బర్లి పొగాకు పంట పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయని, పెరుగుదల తగ్గిందని, పొగాకు రైతుల్ని కాపాడటానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించి కంపెనీలు మరింత బాధ్యతతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఇందూ? విశ్వనాథ రెడ్డి, చక్కెర నారాయణ రెడ్డి, కమతం శేషిరెడ్డి, మేరుగు శేషిరెడ్డి మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కృతిక శుక్ల



వినుకొండ అక్టోబర్ 28

మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కృతిక శుక్ల ఆదేశించారు.వినుకొండ లయోలా హై స్కూల్ నందు మున్సిపాలిటీ ఎలక్షన్స్ కు సంబంధించిన స్ట్రాంగ్ రూములు మరియు కౌంటింగ్ కేంద్రాన్ని, అనంతరం నిర్మల హై స్కూల్ నందు ఉన్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రంలో టేబుల్స్ ఏర్పాటు, బ్యారికేడింగ్ ఏర్పాటు లాంటి అన్ని రకాల చర్యలను చేపట్టాలన్నారు. నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మెటీరియల్ పంపిణీ సమయంలో వర్షాలు పడితే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేపట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఎన్ని టేబుల్స్ ఏర్పాటు చేస్తారు, ఎన్ని రౌండ్ల కౌంటింగ్ చేపడుతారు, రిసెప్షన్ ఏర్పాటు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ పలు సూచనలను జారీ చేశారు. లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలని అధికారులను ఆదేశించారు.స్ట్రాంగ్ రూమ్ నుంచి బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాళ్లకు తరలించే సమయంలో ఏ పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన బ్యాలెట్ బాక్సులను ఏ కౌంటింగ్ టేబుల్ వద్దకు పంపించాలనే విషయంలో స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సుల పంపిణీ, తరలింపు ప్రక్రియలో ఎలాంటి గందరగోళానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, సిబ్బందికి వసతులు, ఇతర ఏర్పాట్లన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ఎన్నికల కౌంటింగ్‌కు సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఆర్డీవో బాలకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

ధర్మవరంలో 35 వార్డు మహిళలతో మమేకమైన కోటిరెడ్డి సుజాత

ధర్మవరం అక్టోబర్ 28 ధర్మవరం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 35వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోటిరెడ్డి బాలిరెడ్డి తరపున ఆయన కుటుంబ సభ్యురాలు కోటిరెడ్డి సుజాత వార్డులో ఇంటింటా పర్యటిస్తూ ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా అవ్వాతాతలు, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లను ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.వార్డు ప్రజల ఆదరణ, నమ్మకమే తనకు కొండంత బలమని పేర్కొంటూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి కోటిరెడ్డి బాలిరెడ్డిని గెలిపించాలని సుజాత ఓటర్లను అభ్యర్థించారు.ప్రచార కార్యక్రమంలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఐ ప్రభాకరరావు అరాచకం..

కేంద్ర బలగాలతోనే ఎన్నికలు నిర్వహించాలి

● మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

● రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రెడ్ బుక్ పాలన సాగిస్తున్నారు : మాజీ ఎమ్మెల్యే ధ్వజం.



వినుకొండ అక్టోబర్ 28

వినుకొండ పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో స్థానిక పోలీసులు పూర్తిస్థాయిలో అన్యాయంగా వ్యవహరిస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పిఎసి మెంబర్ వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వినుకొండలో పట్టణ సీఐ ప్రభాకరరావు అధికార పార్టీకి కొమ్ముకాస్తూ సామాన్య ప్రజలను, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన మండిపడ్డారు. స్థానిక పోలీసు వ్యవస్థను ఎన్నికల విధుల్లో ఉంచితే ఇక్కడ ఎన్నికలు సజావుగా జరగవని, స్థానిక పోలీసులను పక్కనపెట్టి కేంద్ర బలగాలను రంగంలోకి దించి ఎన్నికలు నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు డిమాండ్ చేశారు. స్థానిక పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా ఉంటూ ఎన్నికలు జరగకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. శాంతి భద్రతల సమస్య తలెత్తితే అందుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎన్నికల అధికారి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

ప్రజాస్వామ్యంలో రాజ్యాంగాన్ని పక్కనపెట్టి, కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని బొల్లా బ్రహ్మనాయుడు ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్న ఒక మాజీ శాసనసభ్యుడికి కూడా జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎన్నికల అధికారి అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. పట్టణంలో జరుగుతున్న అరాచకాలపై ఉన్నతాధికారులకు సమాచారం పంపినా క్షేత్రస్థాయి పరిశీలన చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఇళ్లపై పడి దాడులు చేస్తూ, రోజుకు 25 మందిని పోలీస్ స్టేషన్‌కు తరలించి చితకబాదుతున్నా కలెక్టర్ పట్టించుకోక పోవడం ఏమిటని నిలదీశారు. ఎన్నికలు ఏకపక్షంగా ముగించడమే ధ్యేయమైతే కలెక్టర్ స్వయంగా ఆ పనే చేయవచ్చని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చేసిన వ్యాఖ్యలను బొల్లా బ్రహ్మనాయుడు తీవ్రంగా తిప్పికొట్టారు. తిమ్మాయపాలెం చెరువు 50 ఎకరాలుగా ఉంటే, దాన్ని 272 ఎకరాలకు విస్తరించి, వినుకొండలో నీటి ట్యాంకర్ల సంస్కృతిని నిర్మూలించింది తామేనని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో వందల కోట్లు, వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నప్పుడు ఎన్నికలంటే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. అభివృద్ధి నిజమైతే ప్రజల తీర్పును స్వీకరించే ధైర్యం ఉండాలని, గతంలో ఐదు మండలాల్లో ఎన్నికలు జరగకుండా అడ్డుకొని నామినేషన్లతో నెగ్గినంత మాత్రాన గెలిచినట్లు కాదని, ప్రజల దృష్టిలో ఎప్పుడో ఓడిపోయారని ఎద్దేవా చేశారు.నామినేషన్లు వేయడానికి ఇద్దరు వెళ్లినా, నలుగురు వెళ్లినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై దాడులు చేయిస్తూ నామినేషన్ వేయకుండా అడ్డుకుంటున్నారని బొల్లా బ్రహ్మనాయుడు గారు తెలిపారు. పోలీసుల అండతో ఎదుటివారిపై అక్రమంగా దాడులు చేయించడం, ప్రజలను హింసించడం ఏ రకమైన సంస్కృతి అని నిలదీశారు. సీఐ ప్రభాకరరావు ఎవరి ప్రయోజనాల కోసం వ్యక్తిగత కక్షలతో వ్యవహరిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. ప్రజలకు, అమాయకులకు ఏదైనా ప్రాణనష్టం లేదా ఇబ్బంది జరిగితే ఆ పాపం, పూర్తి బాధ్యత అక్రమాలకు పాల్పడుతున్న జీవీ ఆంజనేయులు దేనని, ఈ హింసాత్మక పోకడలను విడనాడి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరగనివ్వాలని బొల్లా బ్రహ్మనాయుడు స్పష్టం చేశారు.

ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ఏఐ వినియోగ లక్ష్యం: భట్టి విక్రమార్క



హైదరాబాద్, అక్టోబరు 28 ఏఐతో ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ఏఐ వినియోగ లక్ష్యమని పేర్కొన్నారు. 'ఏఐ సాక్షమ్' ప్రారంభోత్సవంలో భట్టి విక్రమార్క ఈరోజు (బుధవారం) పాల్గొని, మాట్లాడారు. ప్రభుత్వ కార్యాల యాల్లో పనుల వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. ఆయా కార్యాలయాల్లో ఆదా అయ్యే సమయాన్ని ప్రజలకు కేటాయించాలని సూచించారు.

రైతులు, పింఛనుదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి మారాలని భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యం పెంపొందించేందుకే 'ఏఐ సాక్షమ్'ను వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజాధనం వినియోగం, ప్రాజెక్టుల వ్యయాల విశ్లేషణకు ఏఐ ఉపయోగపడుతుందని వివరించారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరుతున్నాయో, లేదో గుర్తించవచ్చని చెప్పుకొచ్చారు. విద్యుత్ డిమాండ్ అంచనా, పరికరాల లోపాల గుర్తింపులో ఏఐ కీలకంగా ఉపయోగపడుతుందని వెల్లడించారు.

ఏఐతో సమయం ఆదా..

ప్రభుత్వ ఉత్తర్వులు, నివేదికల తయారీలో ఏఐతో సమయం ఆదా అవుతుందని భట్టి విక్రమార్క తెలిపారు. ఏఐ ఇచ్చే సమాచారాన్ని అధికారులు తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని సూచించారు. ప్రజల వ్యక్తిగత సమాచార భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ఉద్ఘాటించారు. ఏఐ నిర్ణయాలపై మానవ పర్యవేక్షణ తప్పనిసరి అని చెప్పారు. ఏఐ వినియోగంలో తప్పులకు బాధ్యత వహించే వ్యక్తి ఎవరో స్పష్టత ఉండాలని అన్నారు. చిన్నస్థాయి ప్రయోగాల తర్వాతే ఏఐ వ్యవస్థల విస్తరణ చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలే ఏఐ విజయానికి కొలమానమని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

రూ.240 కోట్ల తాగునీటి పనులు పరిశీలనకు రమ్మంటే పారిపోయిన బొల్లా

- ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

- అబద్ధపు ప్రచారాలు మాని అభివృద్ధిని పరిశీలించండి:
- బొల్లా బ్రహ్మనాయుడికి చీఫ్ విప్ జీవీ కౌంటర్ !



వినుకొండ అక్టోబర్ 28

వినుకొండలో రూ.240 కోట్లతో చేపట్టిన తాగునీటి ప్రాజెక్టు పనులను 'గ్రాఫిక్స్' అనడంపై ప్రతిపక్ష నేత బొల్లా బ్రహ్మనాయుడికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తీవ్రస్థాయిలో సవాల్ విసిరారు. సాయంత్రం 5:30 గంటలకు పైప్‌లైన్ నిర్మాణ పనుల వద్దకు నేరుగా చేరుకుని, జరుగుతున్న అభివృద్ధిని మీడియా సమక్షంలో స్వయంగా చూపించారు. నిత్యం తప్పుడు ప్రచారాలు చేయడం ఆపాలని, దమ్ముంటే పనులు కళ్లారా చూసి వాస్తవాలు తెలుసు కోవాలని హితవు పలికారు. త్వరలోనే పట్టణంలోని అన్ని వార్డులకు నిరంతరం తాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. "సింహం సింగిల్" అని చెప్పుకునే వారు ఇప్పుడు సీపీఐతో జతకట్టారని ఎద్దేవా చేశారు. చైర్మన్ షమీంఖాన్ మరియు అన్ని వార్డుల్లోనూ ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు మానుకొండ శివప్రసాద్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థిని ప్రతిభ

- రాష్ట్రస్థాయి పోటీలకు బి.మౌనిక ఎంపిక



వినుకొండ అక్టోబర్ 28 స్థానిక విశ్వసాయి జూనియర్ కళాశాలకు చెందిన ఎంపీసీ ప్రథమ సంవత్సరం విద్యార్థిని బి. మౌనిక జిల్లాస్థాయి అండర్ 17 కరాటే పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచారు. ఈ విజయంతో ఆమె రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు.ఈ సగర్వ సందర్భాన్ని పురస్కరించుకుని కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థినికి ఘనంగా అభినందన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ, శ్రీవల్లి పావని ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం కళాశాలకే కాకుండా జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. మౌనిక కనబరిచిన పట్టుదల, క్రమశిక్షణ మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని, రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. శ్రీవల్లి పావని మాట్లాడుతూ, నేటి సమాజంలో బాలికలు ఆత్మరక్షణ విద్యలైన కరాటే వంటి రంగాల్లో రాణించడం ఎంతో అభినందనీయమని, మౌనిక సాధించిన ఈ విజయం ఎంతో మంది విద్యార్థినులకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. అనంతరం విజేత బి.మౌనికను, ఆమెకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్‌ను కళాశాల యాజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించి, మెమెంటోను బహుకరించారు.ఈ అభినందన సభలో పాల్గొన్న మౌనిక తల్లిదండ్రులు తమ కుమార్తె సాధించిన విజయానికి మరియు కళాశాల యాజమాన్యం అందిస్తున్న ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మౌనికకు శుభాకాంక్షలు తెలిపారు.

హైదరాబాద్‌లో భారీ పేలుడు శబ్దాలు..

భూకంపం వచ్చిందా? బ్లాస్టింగ్ జరిగిందా?



హైదరాబాద్‌లో మంగళవారం ఉదయం ఒక్కసారిగా భారీ శబ్దాలు కలకలం రేపాయి. బ్లాస్టింగ్ జరిగినట్లు వినిపించిన ఈ శబ్దాలతో పలు ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఉప్పరపల్లి, ఎర్రగడ్డ, లంగర్‌హౌస్, కేశవస్వామి నగర్‌తో పాటు రాజేంద్రనగర్ పరిసరాల్లో ఈ శబ్దాలు వినిపించినట్లు స్థానికులు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో భూమి కంపించినట్లు అనిపించిందని పేర్కొన్నారు. దీంతో అసలు ఏం జరిగిందనే దానిపై చర్చ మొదలైంది.ఒకేసారి పలు ప్రాంతాల్లో భారీ శబ్దాలుమంగళవారం ఉదయం సుమారు 9.15 గంటల సమయంలో భారీ శబ్దాలు వినిపించడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. పేలుడు సంభవించిందా? భూకంపం వచ్చిందా? అనే సందేహాలతో ఇళ్ల నుంచి బయటకు వచ్చారు. రాజేంద్రనగర్ ప్రాంతంలో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించినట్లు అనిపించిందని కొందరు స్థానికులు వెల్లడించారు. అయితే ఈ శబ్దాలకు సంబంధించి అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.ఒకేసారి పలు ప్రాంతాల్లో శబ్దాలు వినిపించడం, భూమి కంపించినట్లు స్థానికులు చెప్పడంతో భూకంపం వచ్చిందేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ ఘటన భూకంపం వల్లే జరిగిందని నిర్ధారించే అధికారిక సమాచారం ప్రస్తుతం అందుబాటులో లేదు. అలాగే భూగర్భ ప్రక్రియలు లేదా ఇతర కారణాల వల్లే ఈ శబ్దాలు వచ్చాయని చెప్పడానికి కూడా ఆధారాలు లేవు. కాగా భారీ శబ్దాలు ఎక్కడి నుంచి వచ్చాయి? వాటి వెనుక కారణమేంటి? అనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఘటనకు సంబంధించి అధికారిక వివరాలు వెలువడాల్సి ఉంది.


తుపాను పరిస్థితులపై కలెక్టర్లతో హోంమంత్రి టెలికాన్ఫరెన్స్



అమరావతి, తెలుగుప్రభ:అర్నబ్ తుపాను నేపథ్యంలో తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో హోంమంత్రి వంగలపూడి అనిత టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను పరిస్థితులు, ప్రభుత్వ యంత్రాంగం చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, ప్రజల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్లతో సమీక్షించారు. తుపాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు.టెలికాన్ఫరెన్స్‌లో ప్రధానంగా తీర ప్రాంత గ్రామాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయడం, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండటం, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటంపై హోంమంత్రి దృష్టి సారించారు. బలమైన గాలుల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రహదారులు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అవసరమైన చోట సహాయక చర్యలు వేగంగా చేపట్టేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

తుపాను సమయంలో ప్రజలకు సరైన సమాచారం చేరవేయడం అత్యంత ముఖ్యమని హోంమంత్రి పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే నిర్ధారణలేని వార్తలు, వదంతులను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ప్రభుత్వం, సంబంధిత శాఖలు జారీ చేసే అధికారిక సూచనలు, ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. తుపానును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విజయ్ సర్కారుపై మాజీ సీఎం స్టాలిన్ సెటైర్లు..!





తమిళనాడు లో జోసెఫ్ విజయ్ ప్రభుత్వానికి వరుసగా చిక్కులు ఎదురవుతున్నాయి. ఇటీవలే ఆ పార్టీకి చెందిన కార్యకర్త ఒకరు డ్రగ్స్ అక్రమ రవాణాచేస్తూ పట్టుపడి అధికార పార్టీని ఇరకాటంలో పెట్టాడు. ఇప్పుడు తేనిలోని జైలునుంచి ఖైదీలు పారిపోవడంతో ప్రభుత్వంపై విమర్శలపాలవుతోంది. వీటిపై మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ విమర్శనాస్త్రాలు సంధించారు. మొన్న 'బ్రేకింగ్ బ్యాడ్ ఇప్పుడు 'ప్రిజన్ బ్రేక్ అంటూ సోషల్ మీడియా లో పోస్టుపెట్టారు.ప్రముఖ వెబ్ సిరీస్‌ల పేర్లతో రాష్ట్రంలోని శాంతి భద్రతలను పోల్చారు. తమిళనాడులో 'బ్రేకింగ్ బ్యాడ్' తర్వాత 'ప్రిజన్ బ్రేక్' మొదలైందని స్టాలిన్ పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం బెయిల్‌పై బయట ఉన్న నేరస్థులనే పర్యవేక్షించడం లేదనుకున్నానని, జైలులో ఉన్న ఖైదీలు తప్పించుకుంటున్నా చూస్తూ కూర్చుంటోందని ఇప్పుడు స్పష్టమైందని విమర్శించారు. ఇప్పటికే పుళల్ జైలు నుంచి ఇద్దరు ఖైదీలు తప్పించుకున్న ఘటన మరవకముందే ఇప్పుడు తేని జైలు నుంచి 17 మంది పారిపోయారన్నారు.1995 తర్వాత ఒకేసారి ఇంతమంది ఖైదీలు పారిపోవడం ఇదే తొలిసారని స్టాలిన్ పేర్కొన్నారు. భద్రతా ఏర్పాట్లు, మెరుగైన సాంకేతికత ఉన్న సమయంలో ఇలాంటి ఘటనలు జరగడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. బయట ఉన్న నేరగాళ్లు స్వేచ్ఛగా నేరాలు చేస్తున్నారని, లోపల ఉన్న ఖైదీలు ధైర్యంగా తప్పించుకుంటున్నారని విమర్శలు చేశారు. మొత్తం మీద ఎవరికీ ఉపయోగపడని ప్రభుత్వం మనదని, వారు ప్రజలను రక్షించరని ఎద్దేవా చేశారు. ప్రజలే తమను తాము కాపాడుకోవాల్సిన పరిస్థితికి తమిళనాడు చేరిందని తీవ్ర విమర్శలు చేశారు.రూ.100 కోట్ల విలువైన 135 కిలోల డ్రగ్స్ అక్రమ రవాణా చేసిన కేసులో ఇటీవల నాగపట్టణానికి చెందిన టీవీకే నేత ఒకరు అరెస్టయ్యారు. దానిపై స్టాలిన్ తీవ్ర విమర్శలు చేశారు. బ్రేకింగ్ బ్యాడ్ అనే వెబ్‌సిరీస్‌ను ప్రస్తావిస్తూ.. టీవీకే 'బ్యాడ్ పార్టీ' మాత్రమే కాదని, 'బ్రేకింగ్ బ్యాడ్ పార్టీ' అని వ్యాఖ్యలు చేశారు. తాజాగా తన పోస్టులో దీనితోపాటు మరో వెబ్ సిరీస్ 'ప్రిజన్ బ్రేక్' పదాన్ని ప్రస్తావించారు.

దాడులు ఆపితే ఒక బిలియన్ డాలర్‌లు ఇస్తాం..

హౌతీలకు సౌదీ భారీ ఆఫర్..!



: సౌదీ అరేబియా హౌతీ తిరుగుబాటుదారుల మధ్య దాడులతో పశ్చిమాసియా లో ఘర్షణలు తీవ్రస్థాయికి చేరాయి. సౌదీలోని మౌలిక సదుపాయాలు, చమురు క్షేత్రాలను హౌతీలు డ్రోన్‌లు, క్షిపణులతో టార్గెట్ చేస్తుండటంతో సంపన్న దేశం తీవ్ర ఆర్థిక, ప్రాణ నష్టాలను చవిచూస్తున్నది. హర్మూజ్ జలసంధి లో ట్యాంకర్లపై ఇరాన్ చేస్తున్న దాడులవల్ల గల్ఫ్ దేశాల నుంచి చమురు ఎగుమతులకు కూడా అంతరాయం కలుగుతున్నది.దేశంలోని విమానాశ్రయాలు, చమురు కేంద్రాలపై దాడులు మరింత తీవ్రమవుతున్న నేపథ్యంలో యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ ఎట్టకేలకు హూతీలతో రాజీకొచ్చారు. కాల్పుల విరమణ కోసం ఇరాన్ మధ్యవర్తిత్వంతో తిరుగుబాటుదారులకు ఓ ఆఫర్ ఇచ్చారు. హౌతీలు తమ దేశంపై దాడులను పూర్తిగా ఆపితే 1 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.9,500 కోట్లు) ఇస్తామని సౌదీ యువరాజు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మొత్తాన్ని ఇరాన్ ద్వారానే హూతీలకు అందించే అవకాశం ఉంది.ఈ మేరకు ఇజ్రాయెల్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ ఒప్పందం కోసమే ఇటీవల సౌదీ రక్షణ మంత్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ సల్మాన్ టెహ్రాన్‌కు వెళ్లినట్లు సమాచారం. ఆయన వచ్చిన సైనిక రవాణా విమానంలోనే హౌతీలకు ఇవ్వదలిచిన మొత్తం డబ్బును తీసుకువ చ్చినట్లు తెలుస్తున్నది. అయితే ఈ విషయాన్ని సౌదీ అధికారులు ధ్రువీకరించాల్సి ఉంది. ఇరాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన శాంతి చర్చల్లో టర్కీ ఇంటెలిజెన్స్ చీఫ్, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్, ఐఆర్‌జీసీ సీనియర్ అధికారులు పాల్గొన్నట్లు తెలిసింది.గతంలో హూతీలు యెమెన్ సర్కారుతో పోరాడుతున్న సందర్భంలో వ్యతిరేకంగా సౌదీ అరేబియా ప్రత్యక్షంగా రంగంలోకి దిగింది. ఇక అప్పటి నుంచి వీరి మధ్య ప్రత్యక్ష పోరు జరుగుతోంది. ఈ క్రమంలోనే సౌదీ వారితో ఒప్పందం కుదుర్చుకోవడానికి ముందుకు వచ్చింది.

షావుకారు జానకి కుమార్తెకు ప్రమాదం..



దివంగత సీనియర్ నటి షావుకారు జానకి కుటుంబంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆమె పెద్ద కుమార్తె యజ్ఞప్రభ (76) చెన్నైలోని తన నివాసంలో ప్రమాదవశాత్తు వీల్‌చైర్ నుంచి కిందపడిపోయారు. కాలికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఆమె.. కిందపడిన తర్వాత తిరిగి లేవలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇంట్లో ఒంటరిగా ఉండటంతో ఆమె సాయం కోసం కేకలు వేసినా వెంటనే ఎవరూ స్పందించలేదు. చివరకు బంధువులకు సమాచారం అందడంతో అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి ఆమెను రక్షించారు. ఈ ఘటన ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళ్తే.. షావుకారు జానకి పెద్ద కుమార్తె యజ్ఞప్రభ చెన్నైలోని దురైపాక్కం ప్రాంతంలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నారు. ఇటీవల ఆమె కాలికి శస్త్రచికిత్స జరగడంతో వీల్‌చైర్ సహాయంతో కదులుతూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆమె పిల్లలు అమెరికాలో నివసిస్తుండటంతో ప్రస్తుతం ఇంట్లో ఒంటరిగా ఉంటున్నట్లు సమాచారం. సోమవారం ఉదయం బాత్రూమ్‌కు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో యజ్ఞప్రభ వీల్‌చైర్ నుంచి ప్రమాదవశాత్తు జారిపడ్డారు. కాలికి శస్త్రచికిత్స జరగడంతో ఆమెకు స్వయంగా పైకి లేవడం సాధ్యం కాలేదు. దీంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కిందపడిన తర్వాత యజ్ఞప్రభ సాయం కోసం గట్టిగా కేకలు వేసినప్పటికీ, ఇంటి తలుపులు మూసి ఉండటంతో బయట ఉన్నవారికి ఆమె పరిస్థితి తెలియలేదు. దీంతో కొంతసేపు ఆమె ఒంటరిగానే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.అయితే, ఎలాగైనా సాయం పొందాలనే ప్రయత్నంలో ఆమె అతికష్టం మీద సెల్‌ఫోన్ వద్దకు చేరుకుని బంధువులకు సమాచారం అందించారు. ఆమె నుంచి సమాచారం అందుకున్న బంధువులు వెంటనే స్పందించి అగ్నిమాపక సిబ్బందికి విషయాన్ని తెలియజేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది యజ్ఞప్రభ నివాసానికి చేరుకున్నారు. ఇంటి తలుపులు తెరిచి లోపలికి వెళ్లేందుకు వీలుకాకపోవడంతో వాటిని పగులగొట్టి లోపలికి ప్రవేశించినట్లు సమాచారం. అనంతరం కిందపడి లేవలేని స్థితిలో ఉన్న యజ్ఞప్రభను రక్షించారు.కాలికి శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో ఆమె ఒంటరిగా ఉండటం ఈ ఘటనలో ఆందోళన కలిగించే అంశంగా మారింది.

ప్రమాదం జరిగిన వెంటనే బంధువులకు ఫోన్ చేయగలగడంతో ఆమెకు సాయం అందింది.కాగా, ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి ఇటీవలే కన్నుమూసిన విషయం తెలిసిందే.

అర్నబ్ తుపాన్.. 135 కి.మీ. వేగంతో గాలులు!



అమరావతి, ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతానికి తుపాన్ ముప్పు పొంచి ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోని అర్నబ్ తుపాన్ వేగంగా తీర ప్రాంతం వైపు కదులుతోంది. గత ఆరు గంటల్లో గంటకు 20 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించిన ఈ తుపాన్.. మంగళవారం తెల్లవారుజామున 2.30 గంటల సమయానికి విశాఖపట్నానికి 170 కిలోమీటర్లు, కాకినాడకు 180 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 270 కిలోమీటర్లు, బాపట్లకు 350 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

తుపాన్ ప్రభావంతో విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, కోనసీమ, అనకాపల్లి జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం సాయంత్రం పోలవరం, కోనసీమ, కాకినాడ ప్రాంతాలతో పాటు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.బుధవారం ఉదయానికి బాపట్ల--విశాఖపట్నం మధ్య యానాం సమీపంలో తుపాన్ తీరం దాటే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. తీరం దాటే సమయంలో గంటకు 125 నుంచి 135 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.



ఉదయం అల్పాహారంగా ఇవి తింటే కడుపు ఉబ్బరానికి చెక్..!

రోజులో తొలి భోజనం అల్పాహారం. అయితే ఉదయం పూట ప్లేట్‌లో తీసుకునే ఆహారం ప్రభావం గంటల తరబడి జీర్ణాశయంపై ఉంటుంది. జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పట్టే కొన్ని సాధారణ అల్పాహార పదార్థాలు కడుపు ఉబ్బరానికి కారణమవుతాయి. తేలికగా ఉండే ఆహారాన్ని ఉదయం తీసుకోవడం ద్వారా కడుపుపై భారం తగ్గించుకోవచ్చు. జీర్ణవ్యవస్థ నిపుణుడు సౌరభ్ సేథి ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో కడుపు ఉబ్బరాన్ని నివారించేందుకు సహాయపడే ఏడు రకాల అల్పాహారాలను సూచించారు.

కడుపు ఉబ్బరాన్ని నివారించేందుకు చియా గింజలు, బ్లూబెర్రీలతో తయారు చేసిన ఓవర్‌నైట్ ఓట్స్ ఒక మంచి ఎంపిక. ఓట్స్, చియా గింజల్లో పీచు పదార్థం సమృద్ధిగా ఉంటుంది. బ్లూబెర్రీలను తక్కువ మోతాదులో తీసుకుంటే సాధారణంగా సులభంగా జీర్ణమవుతాయి. మరో ఎంపికగా గుడ్లతోపాటు సవర్‌డో బ్రెడ్‌ను తీసుకోవచ్చని సూచించారు. గుడ్లలో జీర్ణ సమస్యలకు కారణమయ్యే పులియబెట్టగలిగే కార్బోహైడ్రేట్లు దాదాపుగా ఉండవు. సాంప్రదాయ పద్ధతిలో తయారయ్యే సవర్‌డో బ్రెడ్ కూడా కొన్ని ఇతర రకాల బ్రెడ్‌లతో పోలిస్తే సులభంగా జీర్ణమయ్యే అవకాశం ఉంది.

తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారం..ఉదయం అల్పాహారంగా సాదా దోసెను కూడా తీసుకోవచ్చని సౌరభ్ సేథి సూచించారు. పులియబెట్టిన బియ్యం, పప్పు పిండితో తయారయ్యే సాదా దోసె సాపేక్షంగా సులభంగా జీర్ణమయ్యే అల్పాహారంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దోసెలో వేసే పూరణను సాదాగా ఉంచడంతో పాటు, పక్కన సాంబార్‌ను తీసుకోవచ్చని తెలిపారు. లాక్టోస్ లేని గ్రీక్ యోగర్ట్‌తో స్ట్రాబెర్రీలను కలిపి తీసుకోవడం కూడా మరో మంచి ఎంపిక. ఈ కలయిక ద్వారా ప్రోటీన్, ఇతర పోషకాలు లభిస్తాయి. ఇందులో లాక్టోస్ ఉండదు.లాక్టోస్‌ను సరిగ్గా జీర్ణించుకోలేని వారికి అది కడుపు ఉబ్బరానికి కారణమయ్యే అవకాశం ఉంటుంది. కివీతో చియా పుడ్డింగ్‌ను కూడా అల్పాహారంగా తీసుకోవచ్చని సూచించారు. కివీ పండ్లు పేగుల కదలికలను క్రమబద్ధం చేయడంలో సహాయపడతాయి. నానబెట్టిన చియా గింజల్లో కరిగే పీచు పదార్థం ఉంటుంది.

వయస్సు పెరుగుతున్నకొద్దీ మెదడును ఆరోగ్యంగా ఉంచుకోవాలి.. ఎందుకంటే..



మనిషి ఆలోచించడం, జ్ఞాపకాలను గుర్తుంచుకోవడం, ఇతరులతో మాట్లాడడం, చుట్టూ ఉన్నవారితో సంబంధాలు ఏర్పరచుకోవడం వంటి ప్రతి అంశంలో మెదడు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే మెదడు ఆరోగ్యంపై అవగాహన చాలాసార్లు జ్ఞాపకశక్తి తగ్గడం లేదా ఇతర మార్పులు స్పష్టంగా కనిపించిన తర్వాతే మొదలవుతుంది. వయసు పెరుగుతున్న కొద్దీ మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మరింత ముఖ్యమవుతోంది. ముఖ్యంగా వృద్ధాప్యంలో స్వతంత్రంగా జీవించడానికి, సామాజికంగా చురుకుగా ఉండటానికి, రోజువారీ పనులను సక్రమంగా నిర్వహించడానికి మెరుగైన జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం అవసరం. వయసుతో వచ్చే జ్ఞాపకశక్తి క్షీణత కొందరిలో డిమెన్షియాకు దారితీసే అవకాశం ఉంది. అందుకే మెదడు ఆరోగ్యంపై చిన్న వయసు నుంచే దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. మెదడులో జీవసంబంధమైన మార్పులు మొదటి జ్ఞాపకశక్తి లోపం కనిపించకముందే ప్రారంభమవుతాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలోని గుండె, జీర్ణవ్యవస్థ, కాలేయం ఆరోగ్యం కూడా మెదడు పనితీరుతో పరస్పరం అనుసంధానమై ఉంటాయి. జీవితాంతం మెదడును చురుకుగా ఉంచడం ద్వారా కాగ్నిటివ్ రిజర్వ్ ను పెంచుకోవచ్చు. ఇది వయసుతో వచ్చే మార్పులు, మెదడు కణాల పనితీరు తగ్గినప్పటికీ ఆలోచనా సామర్థ్యాన్ని కొంతకాలం మెరుగ్గా కొనసాగించడంలో సహాయపడుతుంది.

భవిష్యత్తు కోసం చేసే పెట్టుబడి..

మెదడు ఆరోగ్యాన్ని భవిష్యత్తు కోసం చేసే పెట్టుబడిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఆర్థిక భద్రత కోసం సంవత్సరాల పాటు క్రమం తప్పకుండా పొదుపు చేసినట్లే, మెదడు ఆరోగ్యానికి కూడా జీవితాంతం మంచి అలవాట్లను కొనసాగించడం అవసరం. దీనికోసం ప్రత్యేకమైన లేదా కష్టమైన పద్ధతులు పాటించాల్సిన అవసరం లేదు. రోజువారీ జీవితంలో పాటించే ఆరోగ్యకరమైన అలవాట్లే మెదడుకు బలమైన, అనుకూలమైన నాడీ సంబంధాలను అభివృద్ధి చేయడంలో సహాయపడతాయి. అదే సమయంలో మెదడు పనితీరులో మార్పులకు సంబంధించిన కొన్ని లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. తరచూ స్వల్పకాలిక విషయాలను మర్చిపోవడం, ఒకే ప్రశ్నను పదేపదే అడగడం, రోజువారీ వస్తువులను తరచూ ఎక్కడ పెట్టారో మర్చిపోవడం, పరిచయమైన పదాలను గుర్తు చేసుకోవడంలో ఇబ్బంది పడడం, సాధారణ పనులు చేయడంలో సమస్యలు ఎదురవడం లేదా బాగా తెలిసిన ప్రదేశాల్లోనే దారి తప్పడం వంటి లక్షణాలను వృద్ధాప్యంలో సహజమైన మార్పులుగా భావించకూడదు. అవసరం. డిప్రెషన్ లేదా విటమిన్ బి12 లోపం వంటి కొన్ని కారణాలను గుర్తించి చికిత్స చేయడం ద్వారా సమస్యను పూర్తిగా తగ్గించే అవకాశం కూడా ఉంటుంది.

ద్రవ్య సమీక్షపై ఆధారం.. గల్ఫ్ పరిణామాలూ కీలకమే



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. జాతీయ, అంతర్జాతీయ ప్రతికూలతలు మదుపర్లను పెట్టుబడులకు దూరం చేస్తున్నాయి. ఓవైపు పశ్చిమాసియా సంక్షోభం, మరోవైపు వర్షాభావ పరిస్థితులు, ఇంకోవైపు ద్రవ్యోల్బణం భయాలు.. సూచీలను కోలుకోనివ్వడం లేదు. ఆగని విదేశీ పెట్టుబడుల ఉపసంహరణలూ దెబ్బతీస్తున్నాయి. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో పోల్చితే గత వారం సెన్సెక్స్ 1,986.04 పాయింట్లు పతనమై 71,909.70 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 718.55 పాయింట్లు క్షీణించి 22,421.95 దగ్గర నిలిచింది. ఈ నేపథ్యంలో ఈ వారం కూడా ఒడిదుడుకులకు వీలున్నదనే చెప్పవచ్చు. అయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష కీలకం కానున్నది. ఇప్పటికే ఫెడ్ రిజర్వ్ సహా ఆయా విదేశీ సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను పెంచిన దృష్ట్యా.. ఈసారి దేశీయంగానూ వడ్డీరేట్లు పెరుగవచ్చనే అంచనాలున్నాయి. అదే జరిగితే బ్యాంకింగ్, ఆటో, రియల్టీ, మెటల్ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనుకావచ్చు.అయితే వడ్డీరేట్లను ఆర్బీఐ యథాతథంగానే ఉంచితే మార్కెట్‌కు ఒకింత ఉత్సాహమే. అలాగే అమెరికా-ఇరాన్ యుద్ధం ముదురుతున్న నేపథ్యంలో ముడి చమురు-సహజ వాయువు ఆధారిత షేర్లూ సెల్లింగ్ ప్రెషర్‌ను ఎదుర్కొనే వీలున్నది. గత వారం హెల్త్‌కేర్, ఇన్సూరెన్స్ రంగాల షేర్లు భారీ నష్టాలకు గురయ్యాయి. ఈ వారం కూడా ఆ ప్రభావం కనిపించవచ్చు. ట్రంప్ నిర్ణయాలు, ఏఐ విస్తరణతో ఐటీ షేర్లలోనూ అమ్మకాల ఒత్తిడికి ఆస్కారం ఉన్నది. ఇక డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, విదేశీ మదుపర్ల పెట్టుబడులు, అంతర్జాతీయ మార్కెట్ల తీరుతెన్నులు, ఎల్ నినో సంబంధిత సమాచారం కూడా మార్కెట్ కదలికల్ని ప్రభావితం చేయగలవు. అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 22,000 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 21,800 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 22,700-22,900 పాయింట్ల స్థాయికి వెళ్లవచ్చనీ చెప్తున్నారు.

గమనిక..స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదుడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న వివరాలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్

రిటైర్మెంట్ తర్వాత డబ్బు కోసం ఇబ్బంది పడకూడదా?

ఇప్పటి నుంచే ఈ 4 మార్గాల్లో పొదుపు చేయండి!

ప్రతి ఒక్కరికీ రిటైర్మెంట్ నిధి అవసరం. ఉద్యోగానంతర జీవితం సుఖమయం కావాలంటే అవసరాలకు సరిపడా నగదు నిల్వలు అందుబాటులో ఉండాలి. అందుకే ఎంత ఎక్కువగా కూడబెడితే.. అంత తేలిగ్గా వృద్ధాప్య సమస్యలను అధిగమించవచ్చు. మరి.. రిటైర్మెంట్ నిధికి ఉన్న మార్గాలేంటో చూద్దామా..

ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్)

ఇదో ప్రభుత్వ పథకం. ఉద్యోగులు (జీతాల్లో నుంచి), యాజమాన్యాలు కలిసి ఈపీఎఫ్‌కు నిధులను జమ చేస్తాయి. పదవీ విరమణ తర్వాత అవి అక్కరకు వస్తాయి. అయితే మధ్యమధ్యలో వివిధ అవసరాల నిమిత్తం తీసుకునే వెసులుబాటు కూడా ఉన్నది. కానీ అలా తీసుకోకపోతేనే (అత్యవసరమైతే తప్ప) చివరకు ఎక్కువ మొత్తాలు చేతికందుతాయి. పైగా ఈ సొమ్ముకు కేంద్ర ప్రభుత్వం చెల్లించే వడ్డీ కూడా ఆకర్షణీయంగా ఉంటుందని మరువద్దు.

రిటైర్మెంట్ మ్యూచువల్ ఫండ్స్


స్టాక్, రుణ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టే రిటైర్మెంట్ మ్యూచువల్ ఫండ్స్ కూడా ఉంటాయి. 5 ఏండ్లు లేదా పదవీ విరమణ వయసుదాకా లాకిన్ పీరియడ్ ఉంటుం ది. కానీ మార్కెట్ రిస్క్‌లకు లోబడి రాబడులుంటాయి. కాబట్టి పెట్టుబడులు పెట్టే ముందు మార్కెట్ నిపుణుల సలహాలు తీసుకోవడం ఉత్తమం.

పెన్షన్ ప్లాన్లు

బీమా సంస్థలు, బ్యాంకులు వివిధ పెన్షన్ ఫండ్ స్కీములను అందిస్తాయి. నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్), అటల్ పెన్షన్ యోజన (ఏపీవై), ఎన్‌పీఎస్ వాత్సల్య వంటి వాటిని ప్రధానంగా పరిశీలించవచ్చు.

గుర్తుంచుకోండి..

భవిష్యత్తు ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకుని, నెలవారీ ఖర్చులను అంచనా వేసి రిటైర్మెంట్ ప్లాన్ కోసం ముందుకెళ్లాలి. ఇక కేవలం ఒక్క ఆదాయ మార్గంపైనే ఆధారపడకుండా రకరకాల మార్గాలను అన్వేషించి అందిపుచ్చుకోవాలి. అలాగే సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)కూ ప్రయత్నించాలి. ఆదాయం, పొదుపు, ఖర్చులపై ఏడాదికోసారైనా సమీక్ష చేయాలి. అనవసరపు ఖర్చులను దూరం



చేస్తూనే ఆరోగ్య, జీవిత బీమాలకు పెద్దపీట వేయాలి. చివరగా..పిల్లల విద్య, తల్లిదండ్రుల అవసరాలనూ దృష్టిలో పెట్టుకోవాలి. ముఖ్యంగా నేడు పిల్లల చదువుకు అవుతున్న ఖర్చుల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వారి ఉన్నత విద్య అవసరాలు తీరాలంటే తప్పకుండా పెద్ద మొత్తాల్లో నగదు అవసరం. రెండింటిలో దేనికో ఒకదానికి ప్రాధాన్యత ఇచ్చినా బ్యాలెన్స్ తప్పి లక్ష్యం దెబ్బ తింటుంది. అలాగే తల్లిదండ్రుల సంరక్షణ పిల్లల బాధ్యత. అందుకే వారి కోసం ఆరోగ్య బీమా, అత్యవసర వైద్య నిధి, ఇతరత్రా ఖర్చుల కోసం ఓ ఫండ్ ఉండాలి. దీనికి అనుగుణంగానే మీ రిటైర్మెంట్ నిధిని రూపొందించుకోవాలి.

కంటి పరీక్షలను నిర్వహించడం ద్వారా గుండె జబ్బులను ముందుగానే తెలుసుకోవచ్చా.. అధ్యయనాల్లో ఏం తేలింది..

కంటి పరీక్ష అంటే కేవలం చూపు సమస్యలు, కంటి ఒత్తిడి లేదా ఇతర కంటి వ్యాధులను గుర్తించడమే కాదు. మన శరీరంలోని రక్తనాళాలను కోత లేకుండా, ఎలాంటి రంగు ద్రావణం ఇంజెక్షన్ అవసరం లేకుండా, నేరుగా పరిశీలించగలిగే ఏకైక ప్రదేశం కంటి వెనుక భాగంలోని రెటీనా. రెటీనా మెదడుకు ఒక విస్తరణగా ఉండడంతోపాటు, అందులోని చిన్న రక్తనాళాలు శరీరంలోని సూక్ష్మ రక్తనాళాల పరిస్థితిని ప్రతిబింబిస్తాయి. అందువల్ల సాధారణ కంటి పరీక్షల్లో కనిపించే కొన్ని మార్పులు భవిష్యత్తులో గుండె సంబంధిత సమస్యలకు ముందస్తు సంకేతాలుగా ఉపయోగపడే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అధిక రక్తపోటు, వాపు లేదా అధిక కొలెస్ట్రాల్ వంటి సమస్యలు రక్తనాళాల గోడలను దెబ్బతీసినప్పుడు, ఆ ప్రభావం కంటి వెనుక భాగంలోని రెటీనాలో కూడా కనిపించే అవకాశం ఉంటుంది.





పరీక్షల్లో తెలుస్తుందా..

రెటీనా స్కాన్‌లో రక్తనాళాలు సన్నబడడం, ధమనులు గట్టిపడటం, ధమనులు-సిరలు కలిసే ప్రాంతాల్లో మార్పులు, చిన్న రక్తస్రావాలు వంటి లక్షణాలను గుర్తించవచ్చు. అధిక రక్తపోటు కారణంగా రెటీనా ధమనుల గోడలు మందంగా మారి రక్తప్రసరణకు అందుబాటులో ఉండే స్థలం తగ్గుతుంది. అలాగే గట్టిపడిన ధమనులు వాటి కిందుగా వెళ్లే సిరలపై ఒత్తిడి కలిగించడం వల్ల ప్రత్యేకమైన మార్పులు కనిపిస్తాయి. రక్తనాళాల అంతర్గత పొర దెబ్బతినడం వల్ల చిన్న లీకేజీలు లేదా సూక్ష్మ రక్తస్రావాలు కూడా కనిపించే వీలు ఉంది. అరుదైన సందర్భాల్లో పసుపు రంగులో కనిపించే కొలెస్ట్రాల్ ముక్కలు రెటీనాలో గుర్తించబడతాయి. ఇవి కనిపిస్తే గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉంటుంది.

ఈ అంశాలు కూడా కీలకమే..

సాధారణంగా గుండెపోటు ప్రమాదాన్ని అంచనా వేయడానికి వయస్సు, ధూమపానం, కొలెస్ట్రాల్, రక్తపోటు వంటి అంశాల ఆధారంగా ప్రమాద అంచనా పద్ధతులను వైద్యులు ఉపయోగిస్తారు. అయితే కొన్ని సందర్భాల్లో ఈ అంచనాల్లో మధ్యస్థ ప్రమాదంలో ఉన్న వ్యక్తుల్లో భవిష్యత్తులో అకస్మాత్తుగా గుండె సంబంధిత సమస్యలు వస్తాయి. ఈ నేపథ్యంలో రెటీనా చిత్రాలను విశ్లేషించే కృత్రిమ మేధ ఆధారిత పద్ధతులు రక్తనాళాల వెడల్పు, మెలికలు, శాఖలుగా విడిపోయే విధానం వంటి అంశాలను పరిశీలించి రక్తనాళాల వయస్సును అంచనా వేయడానికి ఉపయోగపడుతున్నాయి. యూకే బయోబ్యాంక్ ఆధారంగా నిర్వహించిన పరిశోధనల్లో రెటీనా రక్తనాళాల ఆధారిత అంచనాలు గుండెపోటు, పక్షవాతం ప్రమాదాన్ని సంప్రదాయ ప్రమాద అంచనా పద్ధతులకు సమానంగా అంచనా వేయగలవని తేలింది.

అయితే కొన్ని పరిశోధనల్లో ఇప్పటికే ఉన్న ప్రమాద అంచనాకు రెటీనా సమాచారాన్ని జోడించడం వల్ల అదనపు ప్రయోజనం పెద్దగా కనిపించలేదు. కాబట్టి దీనిని ప్రస్తుత గుండె పరీక్షలకు ప్రత్యామ్నాయంగా కాకుండా, అదనపు సమాచారాన్ని అందించే సాధనంగా చూడాలి.

ఏఐ నన్ను భయపెడుతోంది..

సోషల్ మీడియాపై కృతి సనన్ ఆందోళన!



సమాజంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రముఖ బాలీవుడ్ నటి కృతి సనన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఒక మీడియా సమ్మిట్‌లో ఆమె మాట్లాడుతూ, టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, దాన్ని నియంత్రించే చట్టాలు మాత్రం ఆ స్థాయిలో లేవని అన్నారు. అసలు ఫోటో ఏది, ఏఐ సృష్టించిన ఫోటో ఏది అని గుర్తించడం చాలా కష్టంగా మారిందని ఆమె తెలిపారు.

సోషల్ మీడియా వేదికలపై ఏఐ ద్వారా వచ్చే తప్పుడు చిత్రాలను తొలగించడం చాలా సవాలుగా మారిందని కృతి సనన్ చెప్పారు. ఉదాహరణకు ఇన్‌స్టాగ్రామ్ లో తన పోలికలతో ఎవరో ఒకరు ఏఐ ఇమేజ్ పోస్ట్ చేస్తే, దాన్ని రిపోర్ట్ చేయడానికి ప్రత్యేకంగా 'ఇది నా ఏఐ-జనరేటెడ్ ఇమేజ్, కాబట్టి దీన్ని తొలగించాలి' అనే ఆప్షన్ కూడా ప్రస్తుతం అందుబాటులో లేదని ఆమె అభిప్రాయపడ్డారు.

ఏఐ టెక్నాలజీ తనను తీవ్రంగా భయపెడుతోందని కృతి సనన్ అన్నారు. ఇది కేవలం ఒక టూల్ మాత్రమేనని, కానీ టూల్ ఎంత పదునుగా ఉంటే అది అంత ప్రమాదకరమని హెచ్చరించారు. కొత్త ఆవిష్కరణలకు తాను పూర్తిగా అనుకూలమే అయినప్పటికీ, వ్యక్తిగత హక్కుల విషయంలో ఏఐ తెచ్చిపెడుతున్న మార్పులు చాలా భయానకంగా ఉన్నాయని, తక్షణమే కఠినమైన చట్టాలు రావాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు.

సినిమా న్యూస్

విశ్వంభర.. వచ్చేది అప్పుడేనా



మెగాస్టార్ చిరంజీవి హీరోగా, వశిష్ట దర్శకత్వంలో వస్తోన్న భారీ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం విశ్వంభరఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా, యూవీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ లు అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ చిత్రంపై గత కొన్ని సంవత్సరాలుగా మెగా అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు.

మెగాస్టార్ నుంచి వస్తున్న సోషియో-ఫాంటసీ సినిమా కావడంతో విశ్వంభర విడుదల ఎప్పుడెప్పుడా అని అభిమానులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. ఎన్నో వాయిదాలు.. ఎన్నో రిలీజ్ డేట్లు వస్తూనే ఉన్నాయి. ఇక ఈ సినిమా రిలీజ్ డేట్ విషయంలో గత కొంతకాలంగా క్రిస్మస్ లేదా సంక్రాంతి మధ్య తీవ్ర ఊగిసలాట కొనసాగుతోన్న విషయం తెల్సిందే. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఈ సినిమాను సంక్రాంతి బరిలోనే దింపాలని మేకర్స్ ఫిక్స్ అయినట్లు టాలీవుడ్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. టాలీవుడ్ వార్తలు

ముఖ్యంగా ప్రముఖ ఓటీటీ దిగ్గజం అమెజాన్ ప్రైమ్ ఈ సినిమా డిజిటల్ రైట్స్‌ను భారీ ధరకు లాక్ చేయడంతో, థియేట్రికల్ రిలీజ్ విషయంలోనూ కొన్ని నిబంధనలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జనవరి 13నే కచ్చితంగా సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారట.డిస్ట్రిబ్యూటర్స్ కూడా ప్రెషర్ పెట్టడంతో సంక్రాంతి బరిలోనే విశ్వంభర ఉంటుందని టాక్ నడుస్తోంది. ఇంకోపక్క డిసెంబర్ 4న కూడా విశ్వంభర వస్తుందనే ప్రచారం నడిచినప్పటికీ, ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ సంక్రాంతి పండుగ కానుకగా జనవరి 13న బాక్సాఫీస్ ముందుకు తీసుకురావడమే పక్కా అని ఇండస్ట్రీ టాక్. మరి ఈ సినిమాతో చిరు ఎలాంటి రికార్డులు సృష్టిస్తారో చూడాలి.


50 ఏళ్ల మహిళగా వామికా గబ్బి.. గుర్తుపట్టలేనంతగా మేకోవర్!

వైవిధ్యమైన పాత్రలకు ఇప్పుడు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది వామికా గబ్బి. తెలుగులో 'భలే మంచిరోజు, నన్ను వదిలి నీవు పోలేవులే' చిత్రాలలో నటించిన వామికా గబ్బి ప్రస్తుతం అడివి శేష్ 'జి 2'లో నటిస్తోంది. ఈ యేడాది ఆమెకు బాగా కలిసి వచ్చిందనే చెప్పాలి. వామికా నటించిన నాలుగు సినిమాలు ఈ సంవత్సరం ఇంతవరకూ విడుదలయ్యాయి. ఏప్రిల్‌లో వచ్చిన 'భూత్ బంగ్లా' చక్కని విజయం సాధించగా, 'పతి పత్నీ అవుర్ వో దో' సినిమా యావరేజ్ గా ఆడింది. ఇక వామిక నటించిన తమిళ చిత్రం 'డీసీ' ఘన విజయం సొంతం చేసుకుంది. ఈ సినిమాతో దర్శకుడు లోకేశ్ కనగరాజు హీరోగా పరిచయం అయ్యాడు.సినిమా వార్తలు వామిక నటించిన తాజా హిందీ చిత్రం 'ప్రహార్' సైతం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. 33 సంవత్సరాల వామికా గబ్బి ఈ సినిమాలో యాభై యేళ్ళ మహిళగా నటించడం విశేషం. అందుకోసం ఆమెకు పోస్తటిక్ మేకప్ చేశారు. దీనికి సంబంధించిన వీడియోను వామికా సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. జ్యోతి అనే ఈ పాత్రద్వారా తనకు ఎన్నో కొత్త విషయాలు బోధపడ్డాయని, పట్టలేకపోయానని వామికా గబ్బి తెలిపింది.



'ఆదర్శ కుటుంబం' టికెట్ బుకింగ్స్ ప్రారంభం..

విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో తెరకెక్కిన 'ఆదర్శ కుటుంబం' సినిమా విడుదలకు సిద్ధమైంది. ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. కుటుంబ భావోద్వేగాలతో పాటు యాక్షన్, ఉత్కంఠభరిత అంశాలను మేళవించి ఈ సినిమాను రూపొందించారు. శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తోంది. విడుదలకు సమయం దగ్గరపడటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. 'ఆదర్శ కుటుంబం' సినిమా టికెట్ బుకింగ్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం కొన్ని థియేటర్లలో పరిమిత ప్రదర్శనలకు మాత్రమే టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ వంటి టికెట్ బుకింగ్ వేదికల ద్వారా ప్రేక్షకులు తమ టికెట్లను ముందుగానే బుక్ చేసుకోవచ్చు. రానున్న గంటల్లో మరిన్ని థియేటర్లు, షోలకు సంబంధించిన టికెట్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.



విడుదలకు ముందు అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కావడంతో అభిమానులు టికెట్ల కోసం ఆసక్తి చూపిస్తున్నారు.

పవర్‌పేట పడమటవీధి జానకి



'మిరాయ్' 'కొరియన్ కనకరాజు' చిత్రాల ద్వారా యువతరంలో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది ఒరిస్సా సొగసరి రితికా నాయక్. ఆమె సందీప్‌కిషన్‌తో కలిసి నటిస్తున్న తాజా చిత్రం 'పవర్‌పేట'. కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మాతలు. మంగళవారం రితికా నాయక్ పుట్టిన రోజు సందర్భంగా పడమటవీధి జానకిగా ఆమె పాత్రను పరిచయం చేస్తూ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇందులో ఈ భామ సంప్రదాయ వస్త్రధారణలో చూడముచ్చటగా కనిపిస్తున్నది. రాజకీయ నేపథ్యంలో ఆధిపత్య పోరు, ప్రేమ, గౌరవం ప్రధానాంశాలుగా చిత్రాన్ని రూపొందిస్తున్నామని, కథాగమనంలో పడమటవీధి జానకి పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే అరవైశాతం చిత్రీకరణ పూర్తయిందని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: మణిశర్మ, రచన-దర్శకత్వం: కృష్ణచైతన్య.

'రామాయణ' ఇంగ్లిష్ వెర్షన్‌లో 25 నిమిషాలు కట్..

భారతీయ ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతున్న భారీ చిత్రం 'రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్' మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ సినిమా ప్రపంచ ప్రీమియర్ అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో ఘనంగా జరిగింది. అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌లోని డేవిడ్ గెఫెన్ థియేటర్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రదర్శనకు భారీ సంఖ్యలో ప్రేక్షకులు హాజరయ్యారు. చిత్ర ప్రధాన బృందం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంది. అయితే, ప్రదర్శించిన ఇంగ్లిష్ వెర్షన్ నిడివిపై ఇప్పుడు ఆసక్తికర చర్చ జరుగుతోంది.



లాస్ ఏంజెల్స్‌లో ప్రదర్శించిన ఈ సినిమా ఇంగ్లిష్‌లోకి అనువదించిన త్రీడీ వెర్షన్ అని సమాచారం. ఈ వెర్షన్‌ను చూసిన పలువురు ప్రేక్షకులు, అసలు హిందీ వెర్షన్‌తో పోలిస్తే నిడివి తక్కువగా ఉందని పేర్కొన్నట్లు తెలుస్తోంది. హిందీ వెర్షన్ మూడు గంటలకు పైగా ఉంటుండగా, ఇంగ్లిష్ వెర్షన్‌లో సుమారు 25 నిమిషాల నిడివి తగ్గినట్లు ప్రచారం జరుగుతోంది.అయితే, ఈ మార్పునకు అసలు కారణం ఏమిటన్నది ఇంకా స్పష్టంగా తెలియలేదు.